# పూతరేకులు


(జోక్స్ బాక్స్)



సుధామ

# పూతరేకులు

(జోక్స్ పెట్టె)



కూర్పు - తయారీ

## సుధామ

సఖీ కుమారి ప్రచురణలు
హైదరాబాద్ - 36

**POOTA REKULU**

*(A Collection of Jokes)*

*by* **SUDHAMA**

9849297958
*First Edition*: *23 March* ' 2012
(NANDANA UGADI)

*Copies* : 500

**Price. Rs. 50/-**

Title cover: Nivas.

© SAKHI KUMARI PRACHURANALU

Smt. A. Usharani
G.12, Sadath Towers
Padmavathi Apartments
Saleemnagar colony
Malakpet, Hyderabad-500036.
Phones : 040- 24545780 Cell.No: 9848276929
e-mail :Sudhama60@yahoo.com

DTP& Layout
Sri. Rayasam Purandhar
Rayasam Publications
Flat.No. 506, Vasavi Arcade, Vasavi colony, Hyd-35.
7799456214.

*Printed at*
*Karshak Printers*
40, APHB, Vidya nagar, Hyderabad-44.

*For copies*
Publishers Address
Visalandhra Bookhouse
Navodaya Bookhouse
Palapitta Books, Hyderabad



నా జీవన సహచరి 'ఉషారాణి'ని
కన్న బిడ్డల కన్న మిన్నగా
పెంచి, పోషించి
నేటికీ మాతోనే పెద్దదిక్కుగా ఉన్న
అత్తగారు

శ్రీమతి. సూకూరు లక్ష్మీబాయికి -

# చుట్టుపొర

హాయ్!

నవ్వడం, నవ్వించడం కంటే మనిషి జీవితంలో 'హాయి' ఏముంది చెప్పండి! నాకు కార్టూన్స్ జోక్స్ చిన్నప్పటినుంచీ ఇష్టం. బాపు - రమణల పట్ల బోలెడు క్రేజ్! బాపు గారిని కాపీ కొట్టీకొట్టీ, చిత్రకారుడిగా అయ్యాను. నా మొదటి కార్టూన్ 'లత' మాసపత్రికలో 1968 జనవరిలో అచ్చయ్యింది. 1972లో యువభారతి స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా ప్రచురించిన 'మహతి'లో– 'తెలుగు పత్రికలలో కార్టూనులు– జోకులు' అనే వ్యాసం, జ్యోతి దీపావళి సంచిక ఒకదాంట్లో'కార్టూనిస్టులు ధ్వనిసిద్ధాంతం' అనే వ్యాసం హాస్యానికి నా చేత థియరిటికల్ వ్యాసాలూ రాయించిన వయ్యాయి. రెండుదశాబ్దాల పాటు ప్రముఖ తెలుగు పత్రికలలో (శంకర్స్ వీక్లీ ఇంగ్లీష్ పత్రికలోనూ కొద్ది పాటిగా) దాదాపు ఎనిమిది వందల కార్టూన్లు ప్రచురింపబడ్డాయి. అయితే అవన్నీ బాపు గారికి ఉన్న అనేక ఏకలవ్యశిష్యులలో ఒకనిగా, కొందరు ప్రముఖ కార్టూనిస్టుల ఒరవడిలోనూ వేసిన కార్టూన్‌లే తప్ప, నాదంటూ ఒక స్వంత గీత ఏర్పడిందని అన(లే)ను. అందుచేతనే నా కార్టూన్స్ బుక్‌గా వేసే సాహసం చేయ(డం) లేదు.

ఇక నా లోని హాస్య, వ్యంగ, చమత్కార ధోరణులను గుర్తించే – ఆకాశవాణిలో నేను కార్యక్రమ నిర్వహణాధికారిగా పనిచేసినప్పుడు రేడియోలో 'హ్యూమరసం' వంటి కార్యక్రమాల రూపకల్పన – నిర్వహణ, అధికారులు నాకు అప్పగించారు. వివిధభారతిలో 'వినోదవల్లరి' కార్యక్రమాన్ని కొన్నేళ్లు చూసాను. అవన్నీ శ్రోతల ప్రశంసలను అందు కున్నాయి.

హాస్యానికి సంబంధించి 'ఉదయం' దినపత్రిక ఆరంభంలో ఆదివారం అనుబంధంలో 1984 - 85లో 'హ్యూమర్‌మరాలు', 'నవ్వునాలుగిందాల స్వీటు' కాలమ్స్‌ను జోక్స్‌తో నిర్వహించాను. అలాగే 'సితార' సినీవారపత్రికలో 1989–90లో 'సినీ టాక్', 'సినీ మానిసి' అనే సరదా శీర్షికలు నడిపే అవకాశం లభించింది.

ఇక ప్రధానంగా ఆంధ్రభూమి దినపత్రిక ఆదివారం అనుబంధంలో 'జాలీట్రాలీ', 'క్రేజీ పేజీ', 'పూతరేకులు' వంటి జోక్స్‌తో కూడిన కాలమ్స్ చాలా ఏళ్లు నాచేత

నిర్వహింపచేశారు ఆంధ్రభూమి దినపత్రిక సంపాదకులు శ్రీ ఎం.వి.ఆర్. శాస్త్రిగారు. అవన్నీ పాఠక ఆదరణ పొందాయి. అందుకు వారికి నేనెంతగానో కృతజ్ఞుడిని. అలాగే ఎంతగానో ప్రోత్సహించిన మిత్రుడు శ్రీ వి.ఎస్.ఎన్. మూర్తికి నా ధన్యవాదాలు. నేను నిర్వహించిన పత్రికల కాలమ్స్‌లోని జోక్స్ అన్నీ ప్రచురించాలంటే సహస్రాధిక పుటల బృహద్గ్రంథం అవుతుంది. అన్నీ వెయ్యలేను, అది మొయ్యలేను. కనుక చాలా కొన్నింటితో సరదాగా మచ్చుకు ఓ సంకలనం వేద్దామని ఈ మధ్యనే బుద్ధి పుట్టింది. 'పూతరేకులు' అనే జోక్స్ కాలమ్ ఆంధ్రభూమి ఆదివారం అనుబంధంలో 2008 జూలై'6 సంచిక నుంచి 165 వారాలపాటు నిర్వహించాను. అందులో వెరైటీ ఉందన్నారు పాఠకులు. 2008 మొదట్లో వచ్చిన కొన్నింటి నుంచి ఈ సంకలనం కోసం జోక్స్ ఏరి ఓ రూపకల్పన చేసింది శ్రీమతి రాయసం లక్ష్మిగారు. ఇందులో జోక్స్ ఆవిడ ఎంపికే. పుస్తకానికి అందమైన ముఖచిత్రాన్ని కూర్చిన ప్రముఖ చిత్రకారుడు నివాస్ కు కృతజ్ఞతలు.

లోకంలో అసలు జోక్స్‌కు మాత్రమే 'కాపీరైట్' ఉందనుకుంటాను. అదేనండీ! 'కాపీ' కొట్టగల రైట్! అవతలి వారిది మనం, మనవి అవతలివారు ఎన్ని జోకులు ఎవరు, ఎప్పుడు, ఎక్కడ, ఎలా వేసినా, చదివినా, విన్నా, నవ్వి, నవ్వించడం అనేదే ధ్యేయం. అంచేత జోక్స్ ఎక్కడయినా, ఏవయినా కూర్పు తయారీలే!... ఏ జోక్స్ సంకలనాలయినా సేకరణలుగా రాణించేవే! ఇది పడీపడి నవ్విస్తుందని అన(లే)ను గానీ ఇందులో మీ పెదవులపై హాసరేఖలు మొలిపించేవి కొన్నయినా ఉన్నాయన్న గ్యారెంటీ ఇవ్వగలను. ఇది ఆదరణ పాత్రమైతే ఇలాంటివి మునుముందు మరికొన్ని సంతరించగల వీలు దొరకవచ్చు.

నేనే పనిచేసినా ఇష్టపడుతూ ఎప్పుడూ కష్టపడుతూండే నా శ్రీమతి ఉషారాణికీ, మా సుపుత్రుడు చిరంజీవి స్నేహిత్ అల్లంరాజుకూ, నా కుటుంబ సభ్యులాదిగా బంధుమిత్రులందరికీ ఆనంద 'నందన' శుభాకాంక్షలు. ఈ నవ్వుల పూతరేకులు ఆస్వాదించి ఆనందించండి మరి.

సో! హేవ్ ఎ స్వీట్–

సదా మీ

**సుధామ**

**నందన ఉగాది**

23-3-2012

## తేడా

"లాండ్ ఫోన్‌కు సెల్‌ఫోనుకు తేడా ఏంటి?" అడిగింది శైలజ.

"ఒకటి చూపుడు వేలితో నొక్కేది. ఇంకోటి బొటనవేలితో నొక్కేది" అన్నాడు రాజు.

## హి/టి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)

కలంకారీ: లీక్ అవుతున్న పెన్ను
బస్ బస్ : బస్సులింక చాలు
సమ్మె: కొంత మొత్తం (SUM A)
వార్త: యుద్ధం ఉంది(వార్ థా)
గోవిందు: విందుకు వెళ్లు
నారిమన్ పాయింట్: స్త్రీ మనస్సులోని సంగతి

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "బ్రూస్‌లీని ఛత్రపతి శివాజీ కలిసినప్పుడు ఏమంటాడు?"

జవాబు: "నువ్వు కరాటే- నేను మరాఠే"

## కాసింత నవ్వు

నువ్వు నవ్వితే నవ్వు నవ్వుతుంది.
అలా నవ్వు దవ్వు దవ్వులకూ
విస్తరిస్తుంది.
రువ్విన ఒక్క నవ్వు బలం అది
నువ్వు నవ్వుతూ ఉండాలని
కోరుకుంటుంది నా మది.

## SMS


### సరదా మాటల శైలి

మాటని,
హృదయాన్ని,
చాలా జాగ్రత్తగా హ్యాండిల్
చేయాలి!....
మాట
పెగిలినప్పుడు,
హృదయం
పగిలినప్పుడు
తిరిగి వాటిని సంస్కరించలేం!

## తప్పకుండా

వెంగళప్పతో అతని గర్ల్ ఫ్రెండ్ అంది- "మన ఎంగేజ్‌మెంట్ రోజు నువ్వు నాకు తప్పక రింగివ్వాలి?"

"అలాగే నీ సెల్‌ఫోన్ నెంబర్ ఇవ్వు" అన్నాడు వెంగళప్ప.



# పేరు

నాలుగేళ్ల చిన్ని ఇంటికి వాళ్ల నాన్నగారి ఫ్రెండు ఓ పెద్ద కుక్కను వెంటబెట్టుకు వచ్చారు. "పాపా! మా కుక్క పేరేమిటో తెలుసా సీజర్, మోనా, లాంటి ఇంగ్లీషు పేరు కాదు చక్కగా శాలివాహన" అన్నాడాయన.

'ఓహో' అని ఊరుకుంది చిన్ని.

చిన్ని సంతోషించినట్లు కనపడకపోవడంతో ఆయనకు సందేహం కలిగింది.

"ఇంతకీ శాలివాహన అంటే ఎవరో తెలుసా నీకు? అని అడిగాడు

"తెలియకపోవడమేం? ఇప్పుడే చెప్పారుగా మీరు, కుక్క అని" అంది చిన్ని.

## ఇష్టం

కొత్తకోడలితో అత్తగారు-

"చూడు తల్లీ! నాకు దోసెలు, మీ మామయ్యగారికి ఇడ్లీలు, మీ మరిదికి వడలు, మీ బావగారికి పెసరట్లు, మీ ఆయనకు పూరీలు ఇష్టం. మరి నీకేది ఇష్టం?" అని అడిగింది అత్త.

"వేరు కాపురం" అంది కోడలు.

## ఉపాయం



"దేశ ఆర్థిక పరిస్థితి బాగు పడాలంటే ఏం చేయాలి? అడిగాడు కొత్త మంత్రి.

"ఉపన్యాసాలమీద పన్ను వేయాలి సార్" చెప్పాడు సెక్రటరీ.

## హేతువు

'రామం వెర్రిబాగులోడు అని నీకెలా తెలిసింది' అడిగింది శారద విజయని.

'పాపం పావురం చచ్చిపోయినట్టుంది రామం, అంటే 'ఎక్కడా?' అని ఆకాశం వైపు చూశాడు మరి.' అంది విజయ

## SMS

### సరదా మాటల శైలి

నేను నిన్ను చూడాలని తహతహలాడుతున్నాను. నిన్ను పలకరించాలని పరితపిస్తున్నాను. కానీ నిన్ను చేరలేకోతున్నాను. ఈ వెధవ గేట్ కీపర్ జూలోకి రావడానికి టిక్కెట్టు చూపించమంటున్నాడు నన్ను.

## చిత్రభాషణం



ప్రియమైన నీకు- ఇదే నా మొదటి ప్రేమ లేఖ- మధురా నగరిలో - నువ్వు నేను- ప్రేమించుకుందాం రా- పెళ్లిపుస్తకం- చదువుకున్న అమ్మాయిలు - తోడూనీడా

### ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: ఏ ప్లేటు టిఫిన్ తినడానికి పనికిరాదో చెప్పు చూద్దాం.

జవాబు: నేమ్‌ప్లేటు.



### వెంట పడింది.

"ఓ నల్లపిల్లి విడవకుండా వెంటబడింది అనుకో అది అదృష్టమా దురదృష్టమా?" అడిగాడు కృష్ణమోహన్ చంద్రస్వామిని.

"అది వెంబడించింది మనిషినా, ఎలుకనా అన్నదాన్ని బట్టి ఆధారపడి వుంటుంది అది" అని జవాబు ఇచ్చాడా స్వామి.

## గలగలా

ఎక్కడయినా, ఎప్పుడయినా
ఏ రూపంలోనయినా ఇమిడిపోగలగడం
నీటిని చూసి నేర్చుకోండి.
హాయిగా గలగలమంటూ ఉండండి.
కొత్త సంవత్సరం శుభాకాంక్షలు

### వెతుకు

"ఈ కంప్యూటర్ మౌస్ కనబడటం లేదేం? ఎటు పోయినట్టు?"

"ఒరేయ్ రాత్రి ఎలుకల బోను తెచ్చి పెట్టిందెవర్రా? ఈ మౌసు అందులో ఉంది."

### మరియునూ్నా..

"కొంచెం శాంతంగా ఆలోచిస్తే చాలా మటుకు విడాకులు తప్పిపోతాయి." అంది లాయర్ ఉష, కొలీగ్ నాగేశ్వర్రావ్‌తో.

"అలాగే పెళ్లిళ్లు కూడా" అన్నాడతను కూల్‌గా.

## SMS

### సరదా మాటల శైలి

"తీవ్రవాదులు మా కాలేజీ లెక్చరర్లని కిడ్నాప్ చేసి యాభైలక్షల రూపాయలు ఇవ్వకపోతే కిరోసిన్ పోసి తగలెడతామని బెదరిస్తున్నారు. దయచేసి ఉదారంగా విరాళాలు ఇవ్వండి. నేను పదిహేను లీటర్లు విరాళం ఇచ్చాను.."

## SMS

### సరదా మాటల శైలి

మొన్న శ్మశానం దగ్గర ఓ దయ్యాన్ని చూసి అందరూ ఒకటే పరుగు. నేను మాత్రం పరిగెత్తలేదు. ఎందుకో తెలుసా?

... .... .......

అటుగా వచ్చింది నువ్వని నేను గుర్తుపట్టాను.

### తాళం

"ఏమండీ నేను పాడతాను. మీరు తాళం వేయరూ" అడిగింది ఆండాళ్లు.

'ఓ ఎస్ అలాగే! మొదలెట్టు' అని ఆవిడ పాట అందుకోగానే లేచి గది బయట గొళ్లెం పెట్టి, తాళం వేసి వెళ్లి పోయాడా భర్త.

***

### హి/టి ంగ్లీషు (ఈ భాషే వేరు)

ADD PLANTS: కలుపుమొక్కలు

DOT CURRY: చుక్కకూర

DUE TEA డ్యూటీ : బకాయి చాయ్

పుష్కలం: (పుష్ కలం) కలమును త్రోయుట

ఎగ్జామ్: (ఎగ్ జామ్) గుడ్డు మరియు జామ్

ఫిర్యాదు: ఫిర్ మళ్లీ యాద్ (గుర్తుకు రావడం)

### ఇష్టం

'మా నాన్నకు క్రికెట్ ఇష్టం. మా మమ్మీకి చెస్ ఇష్టం.'

'మరి... నీకు'

'వాళిద్దరూ కలిసి కీచులాడటం'

***

### సహజంగా

'పౌరాణిక చిత్రానికి సెన్సార్ వాళ్లు'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారా? అదేంటి?

'ద్రౌపది వస్త్రాపహరణం సీను కొంచెం సహజంగా తీశాం లెండి.'

***

### మెనూ మార్పు

"మా ఆయన ఇవాళ దసరాకి స్పెషల్ వంటకం బంగళాదుంపల హల్వా చేయాలని చెప్పి బంగాళా దుంపలు తేవడానికి మొన్ననగా వెళ్లారు. మార్కెట్ నుంచి ఇవాల్టి దాకా రాలేదు. ఏం చెయ్యాలో తోచక మీకు చెబుదామని వచ్చాను." అంది ఒకావిడ పోలీసుస్టేషనుకు వచ్చి. "బంగాళదుంపల హల్వా కాకపోతే కేరెట్ హల్వా చేయవచ్చుగా అమ్మా! దాని కోసం ఇంతదూరం రావాలా" అన్నాడు హెడ్‌కానిస్టేబుల్ తాపీగా.

## డోర్‌బెల్

ఓ వ్యక్తి డోర్‌బెల్ పనిచేయడం లేదు రిపేరు చేయమని శాంతాసింగ్‌ను పిలిచాడు.

నాలుగురోజుల తరువాత ఫోన్ చేసి... రమ్మంటే రాలేదేమని అడిగాడు .. దానికి శాంతాసింగ్...

"నేను రోజూ వచ్చి బెల్ కొడు తున్నా... మీరే తలుపుతీయడం లేదు" అని బదులిచ్చాడు.

***

## హి/టి ంగ్లీషు (ఈ భాషే వేరు)

ఆగస్టు వచ్చిందా: ఆ అతిథి వచ్చిందా

నోటు= రెండు లేదు

అధికారులు: కార్లు అధికంగా ఉన్నవారు

బంతిపూలు: Ball Flowers

పరధ్యానం: others meditation

***

## SMS

### సరదా మాటల శైలి

దేవుడు పగటి కాంతిని సృష్టించాడు
అది సన్.
దేవుడు రాత్రి వెన్నెలని సృష్టించాడు
అది మూన్.
దేవుడు వినోదాన్ని సృష్టించాడు
అది ఫన్.
దేవుడు నిన్ను సృష్టించాడు
అది కార్టూన్.

## చిత్రభాషణం



నువ్వు నాకు నచ్చావ్ –
ఐతే – ఎలా చెప్పను–
బ్రహ్మచారి – జీవితం –
ఆనందనిలయం–
ఆ ఒక్కటీ అడక్కు.

## బరువు



క్లర్కు కుసుమకుమారి రీఫిల్‌తో నోట్స్ రాయడం చూసి ఆఫీసర్ అడిగాడు–

"అదేంటి రీఫిల్‌తో రాస్తున్నావ్. పెన్ను లేదా?"

"అబ్బే ! ప్రస్తుతం నాకు మూడో నెల. నిన్న డాక్టర్ చెకప్‌కు వెడితే ఆయన, గర్భిణిని కనుక నన్ను బరువులేమీ ఎత్తవద్దన్నారు సార్ అందుకని" అంది కుసుమకుమారి.

## హి ంగ్లీష టి (ఈ భాషే వేరు)

వెన్నెల :WHEN నెల (మాసం ఎప్పుడు?)
వేలు: WAY లు (దారులు)
Slow come : శ్లోకం
Low come : లోకం

***

### SMS

### సరదా మాటల శైలి

స్నేహం ఓ తలదిండు లాంటిది
సంతోషం వస్తే చక్కగా కౌగిలించుకోవచ్చు
ఏడుపు వస్తే కన్నీళ్లతో తడిపేయచ్చు
అలసిపోయినప్పుడు తలపెట్టుకోవచ్చు
– నీకు స్నేహం కావలసినప్పుడు
అనవసరంగా నన్ను డిస్టర్బ్ చేయకు
బజారుకు కెళ్లి  ఓ దిండు కొనుక్కో!

## ఫోన్ బిల్లు

ఇంటి ఫోన్‌బిల్లు ఎక్కువ రావడంతో జంబూద్వీపం ఇంట్లో చిన్నపాటి మీటింగ్ పెట్టాడు.

జంబూద్వీపం: 'ఫోన్ బిల్లు ఎక్కువ వస్తోంది... ఇకనుంచీ నేను ఆఫీసు ఫోనే వాడాలని నిర్ణయించుకున్నాను.'

జంబూ భార్య: 'సరే నేను కూడా నేను పనిచేసే ఆఫీసులో ఫోనే వాడతాను...'

వారి కొడుకు: 'ఓ.కే.. నేను కూడా మా ఆఫీసు మొబైలే వాడతాను...'

పనిమనిషి: 'సర్లెండి..నాను కూడా నేను పనిచేసే ఇంటిఫోనే వాడతాను.'

జంబూద్వీపం...????

***

## రహస్యం

"ఆనందదాయకమైన వైవాహిక జీవితానికి రహస్యం ఏమిటి?నాన్నా" అడిగాడు కొడుకు.

"అది ఇంకా రహస్యమే బాబూ!" అన్నాడు తండ్రి.

***

## మా ఆవిడ

బార్‌లో పూటుగా తాగిన ఓ మహానుభావుడు.. అక్కడ కనిపించిన ఒకావిడను గట్టిగా వాటేసుకున్నాడు.. వెంటనే ఆవిడ లాగి కొట్టింది. .. దానికి ఆ తాగుబోతు .. "సారీ.. మా ఆవిడ అనుకున్నాను..  అలాగే కొట్టారు కూడా.." అన్నాడు. దాంతో ఆవిడ నానా తిట్లు తిట్టడం మొదలుపెట్టింది... దానికా తాగుబోతు .. చూసారా.."తిట్లు కూడా అచ్చం అలాగే ఉన్నాయి.." అంటూ చక్కాపోయాడు.

## ఫ్రీ ఆఫర్

ఒకావిడ తనకు మొగుడు కావాలంటూ పత్రికల్లో ప్రకటన ఇచ్చింది.

దానికి బదులుగా కుప్పలుతెప్పలుగా ఉత్తరాలు వచ్చిపడ్డాయి.

వాటన్నిటిలో సారాంశం ఒకటే..

'నా మొగుడ్ని తీసుకో'

***

## హి/టి ంగ్లీషు (ఈ భాషే వేరు)

సీరియల్ : చూడు నిజం

ఏమిటీ: ఏ కంపెనీ 'టీ'

PD కిలి: పిడికిలి

P.C. నారి :పిసినారి

## SMS

**సరదా మాటల శైలి**

జీవితంలో మంచి స్నేహం
గుండెచప్పుడు లాంటిది
అది కళ్లకు కనపడకపోయినా
నిశ్శబ్దంగా
బతుకుకు ఆసరా అవుతుంది.

## రిటర్న్ ఆఫీసర్

రామారావు కారు కొన్నాడు. వాయిదాలు సరిగ్గా కట్టకపోవడంతో బ్యాంకు వాళ్లు వచ్చి కారు తీసుకుపోయారు. విషయం అంతా పక్కనుండి గమనించిన సుందరరావు వెంటనే ఇలా అన్నాడు ...

"అరే.. ఎంత పొరపాటు చేసాను.. నా పెళ్లికి కూడా బ్యాంకు లోన్ తీసుకుని ఉండాల్సింది."

***

## పేరు

ఓ సారి విమానంలో జేమ్స్‌బాండ్, తెలుగువాడు కలిసి ప్రయాణిస్తున్నారు. తెలుగువాడు అడిగాడు 'మీ పేరేమిటి?'

"బాండ్" "నేను జేమ్స్‌బాండ్" అన్నాడు జేమ్స్‌బాండ్,

"నీ పేరు" అని అడిగాడు జేమ్స్‌బాండ్.

"సాయి.. వెంకట సాయి. శివ వెంకట సాయి.. లక్ష్మీనారాయణ శివ వెంకటసాయి ..శ్రీనివాసుల లక్ష్మీనారాయణశివ వెంకట సాయి.. రాజశేఖర శ్రీనివాసుల లక్ష్మీనారాయణ శివ వెంకటసాయి.. సీతారామాంజనేయ రాజశేఖర శ్రీనివాసుల లక్ష్మీనారాయణ శివ వెంకట సాయి..అల్లంరాజు సీతారామాంజనేయరాజశేఖర శ్రీనివాసుల లక్ష్మీనారాయణ శివ వెంకట సాయి..."

జేమ్స్ బాండ్ స్పృహతప్పి పడిపోయాడు.

## పెళ్లికి ముందు...తర్వాత

అతడు: ఇంకా ఎన్నాళ్లు వేచి ఉండాలి

. .. నావల్లకాదు

ఆమె: నన్ను వదిలిపెడతావా..

అతడు:అస్సలు ఆ ఆలోచనే రానివ్వకు

ఆమె: నన్ను ప్రేమిస్తున్నావుగా

అతడు: కచ్చితంగా.. ..

ఆమె: నన్ను మోసం చేస్తావా...

అతడు: ఎందుకు అలా ఆలోచిస్తావ్?

ఆమె: నన్ను ముద్దు పెట్టుకుంటావా?

అతడు:అవకాశం దొరికిన ప్రతిసారీ..

ఆమె: నన్ను కొడతావా?

అతడు: నీకు పిచ్చా..

నేను అలాంటివాడిని కాను

ఆమె: నిన్ను నమ్మవచ్చా..

అతడు: నూటికి నూరుపాళ్లు

ఆమె: ఓహ్ డార్లింగ్..

ఉండనా మరి

(అదే పెళ్లయిన తర్వాత అయితే...

కిందనుంచి పైకి చదవండి.)

***

## SMS

### సరదా మాటల శైలి

గొప్ప స్నేహితులు జ్ఞాపకాల్లో భాగం

చెరిపేయలేదు ఎప్పుడూ కాలం

నీలాంటి స్నేహితానికి వేసిన గాలం

తీపి జ్ఞాపకాల అదృష్టజాలం.

### హి/టి ంగ్లీషు . . (ఈ భాషే వేరు)

పల్లెటూర్లు : పల్లెలకు చేసే టూర్లు

కురువీరులు: జుట్టును విపరీతంగా

పెంచుకునేవారు.

RAW SON: రాకుమారుడు

1/2 లో 1/4 రం ఉంది:

అరలో పావురం ఉంది.

ఫ్రైడే : వేపుకుతినే రోజు

***

### ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: పెళ్లి కూతురు బాగా నాజూకు అంటున్నారు ఎందుకు?

జవాబు: బంధువులు ఆశీర్వదిస్తూ జల్లిన అక్షింతలకే మూర్ఛపోయింది మరి.

పూతరేకులు

## సెల్

అమ్మాయిలు సెల్‌ఫోన్స్‌లాంటివారు. ఎప్పుడూ చేత పట్టుకోవాలని ఉంటుంది. ఎంతో మాట్లాడాలని ఉంటుంది. తప్పుచోట నొక్కితే మాత్రం డిస్కనెట్ అవడం ఖాయం.

సుధామ

# మంచిపని

'ప్రతిరోజు ఒక మంచి పని చేయాలని నిన్న చెప్పారు కదా టీచర్ అందుకే ఇవాళ నేను మంచి పని చేశా' సంతోషంగా చెప్పాడు ప్రీతమ్.

'ఏంటది? .. చెప్పు' అడిగింది టీచర్.

'నేను మరో ముగ్గురం కలసి ఒక ముసలమ్మని రోడ్డు దాటించాం' గర్వంగా అన్నాడు ప్రీతమ్.

'ఆ పనికి నలుగురెందుకు?'

'ఆవిడ రోడ్డు దాటనని భీష్మించుకుని కూర్చుంది కదా టీచర్'

# పరిశోధన

'పరిశోధన అంటే ఏమిటి?, అని అడిగాడు ఓ యువకుడు.

'ఉదాహరణకి నువ్వు విన్నదో, కన్నదో మంచి జోకు సొంతశైలిలో రాస్తే అందులో వొరిజినాలిటీ ఉంటుంది. దానిని ఇంకొకరు కాపీ కొడితే గ్రంథచౌర్యం అవుతుంది. దాన్ని మూడోవాడు కాపీ కొడితే నీరసిస్తుంది. నాలుగోవారు చెబితే నలిగి పోయిన జోకు అనిపిస్తుంది. ఐదో వారు ఉదహరిస్తే అది పరిశోధనాంశంగా చెల్లుబడి అవుతుంది.'

***

# SMS

## సరదా మాటల శైలి

నీ బర్త్ సర్టిఫికేట్ అంటే
కండోమ్ ఫ్యాక్టరీ వాళ్ల క్షమాపణపత్రం.

** **

నేరానికి తగిన మూల్యం చెల్లించక తప్పదు అంటారు.- నేను ఉద్యోగం చేయడం మా కంపెనీ దృష్టిలో నేరమే.

# అనుమానం

కోర్టు గుమాస్తా లాయర్‌తో అన్నాడు-

'ఆవిడ చెబుతున్నట్లు ఈయన నిజంగానే వొట్టి అనుమానం మనిషి సార్'

'ఎలా చెప్పగలుగుతున్నావ్'

'గీత మీద ప్రమాణం చేసి చెప్పమంటే' ఇది నిజంగా భగవద్గీతేనా నేను చూడాలి అంటున్నాడు సార్'

# చిత్రభాషణం



ప్రేమతో - రా-
ఓ, చినదానా-
నువ్వు నాకు నచ్చావు-
నువ్వు నేను -
ఆడుతూ పాడుతూ -
కలుసుకోవాలని.

# లేట్ కమర్

తను ట్రావెల్ ఏజెన్సీకి ఫోన్ చేసి పంపమన్న కారు సమయానికి రాలేదు. వెంటనే శంకరయ్య ఆ ఏజెన్సీకి ఫోన్ చేశాడు కోపంగా–

“నేను ముందే చెప్పాను. పొద్దునే అయిదుగంటలకల్లా రైల్వేస్టేషన్‌లో నేనుండాలని. లేకపోతే చాలా ఇబ్బంది.”

“వెంటనే పంపిస్తున్నాం సార్...అయినా మీరేం వర్రీకాకండి ఆ రైలు ఎప్పుడూ సరైన సమయానికి బయలుదేరి చావదు. చాలా కాలంగా చూస్తున్నాంగా.. అరగంట లేటయినా ఫరవాలేదు” అంటూ సర్ది చెప్పబోయాడు ట్రావెల్ ఏజెన్సీ అతను. “చాల్చేల్లేవయ్యా.. ఆపు... నేనే ఆ రైలు డ్రైవర్ని” అన్నాడు శంకరయ్య కోపంగా.

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: అప్సరసలు పాతాళలోకంలో ఎందుకుండరు?

జవాబు: అప్ అంటే (up) పైన అని అర్థం. స్వర్గం పైనే వుంది కనక ‘అప్‌సరస’లు అక్కడే ఉంటారు.

***

## హిటి ంగ్లీషు (ఈ భాషే వేరు)

తేనీరు: BRING WATER బ్రింగ్‌వాటర్

బిల్డరు:(బిల్ డర్) బిల్లు చూసి దడుసుకునేవాడు

వేస్టేజ్:( వేస్ట్ ఏజ్) పనికిరాని వయస్సు

***

## పర్లేదు

“బాబాయ్! ఇవాళ నాన్‌వెజ్ తిందాం.”

“అలాగే అబ్బాయ్! చేపలు తిందామా.”

“అందులో ముళ్లుంటాయి కదా.”

“ఫర్లేదు చెప్పులు వేసుకుని తిందాంలే.”

***

## SMS

### సరదా మాటల శైలి

హచ్.. ఇప్పుడు ‘వోడా’ఫోన్

అలాగయితే–

బి.ఎస్.ఎన్. ఎల్– దోసాఫోన్

ఎయిర్‌టెల్– ఉప్మా ఫోన్

టాటా– ఇడ్లీ ఫోన్

నీది మటుకు ఎప్పుడూ “ధాబ్బా” ఫోన్

## లాజిక్



“మీ ఆయన ఆడపిల్లల వెంట పడుతున్నాడట జాగ్రత్త లతా” అంది స్వాతి.

“ఏం ఫర్వాలేదు...కుక్కలు కార్ల వెంట పరిగెత్తినంత మాత్రాన కారుని నడపలేవుగా.”

***

# మామూలే

"దొంగతనం జరగగానే మీరు ఎందుకు ఫిర్యాదు చెయ్యలేదు. ఇంటికెళ్లేసరికి బీరువా తలుపు తెరిచి ఉందనీ, వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడివున్నాయని అంటున్నారు. అయినా మీకు అనుమానం రాలేదా?"అని అడిగాడు పోలీసు ఆవిడని.

"దొంగలుపడ్డారని నాకేం తెలుసు? ఎప్పటిలాగే మా ఆయన జేబురుమాలు, మేజోళ్ల కోసం వెతుక్కున్నారేమో అనుకున్నానంతే" చెప్పిందా భార్యామణి.

***

# కీపిటప్

సన్యాసిరావుకి ఒక ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది. ఫలానాతేదీ మీరు ఊరవతల మర్రిచెట్టు కింద లక్ష రూపాయలతో సూట్ కేస్ వుంచకపోతే మీ ఆవిడను కిడ్నాప్ చేసి ఎత్తుకు వెళ్లడం ఖాయం అని రాశారు. తాము అన్న తేదికీ మర్రి చెట్టు దగ్గరకు వెడితే అక్కడో ఉత్తరం ఉంది. "మీ నిర్ణయం చాలా బాగుంది. – మాట తప్పకండి– ఇట్లు సన్యాసిరావు'' అని ఉంది అందులో.

***

# ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: మహిళ 35 తర్వాత పిల్లలను కనొచ్చా?

జవాబు: అబ్బే ముప్ఫైఅయిదు మంది ఉంటే ఇంక అక్కర్లేదు కదా!

***

# సారీ

మంత్రి సారప్ప పోయారని ఛానల్స్‌లో స్క్రోలింగ్ వచ్చింది. ఆసుపత్రి వర్గాలు ఆయనింకా కోమాలో మాత్రమే ఉన్నారని క్లారిఫై చేసాయి.

వెంటనే ఛానల్‌వారు–
"సారప్ప పోయారని పొరపాటుగా చెప్పాం. ఆయనింకా బ్రతికే ఉన్నారని తెలిసింది. అందుకు చింతిస్తున్నాం." అని వేసారు.

***

## SMS

### సరదా మాటల శైలి

నాలుగు కోతుల కథ
ఒకటి నోరు మూసుకుంటోంది
రెండోది కళ్లు మూసుకుంటోది
మూడోది చెవులు మూసుకుంటోంది
నాలుగోది?
ఈ ఎస్సెమ్మెస్ చదువుతోంది

# అనుమాన ఫలితం

"ఆపరేషన్ చేసినప్పుడు డాక్టరు పొరపాటున తన కడుపులో ఏ కత్తెరో, న్యాప్‌కినో మరిచిపోతాడేమోనని ఆ పేషెంట్‌కి తెగ అనుమానమంట.. 'నీ కెలాంటి అనుమానం లేకుండా ఆపరేషన్ చేస్తానులే", అని చేశాడట డాక్టర్."

"ఏం చేశాడట మరి?"

"ఆపరేషన్ చేసాక కుట్లేయకుండా జిప్ పెట్టాడు. ఏ అనుమానం వచ్చినా పేషెంటే తీసి చూసుకోవడానికి వీలుంటుందిగా."

***



## నిక్కర్

"మమ్మీ మమ్మీ బయటకు వెళ్లి ఆడుకోనా?"

"ఏవిటి? చిరిగిపోయిన ఆ నిక్కరుతోనేనా?"

"కాదు మమ్మీ పక్కింటి పిల్లలతో"

***

## ప్రశ్న ♦ జవాబు

చింటు: దానవుడు అని ఎవరిని అంట్రారా?

బంటి: దానం చేసేవాడినిరా!

***

## తేడా

ఓ మంచి నవల హీరోని గురించి మనకు వాస్తవం చెబుతుంది.

ఓ చెడ్డ నవల ఆ నవల రాసిన రచయిత గురించిన వాస్తవం చెబుతుంది.

## హి ంగ్లీషు (ఈ భాషే వేరు)
## టి

PIN-D-WANT = పిండి వంట

THAT HOT= ఆకారం

CAMEL STREET CHAIN = ఒంటి పేట గొలుసు

***

## SMS

### సరదా మాటల శైలి

ఓ సర్దార్జీ ఓ ఆసుపత్రిలో నర్సుని ప్రేమించాడు. ఆమెకు తన ప్రేమను SMS ద్వారా తెలపాలని బాగా ఆలోచించి ఆలోచించి చివరకు ఇలా పంపాడు

......

"ఐ లవ్ యూ సిస్టర్"

## హి_ంగ్లీషు (ఈ భాషే వేరు)
టి

ఆరుగురు= SIX MASTER
ఫోర్మెన్= నలుగురు మగవారు
ఫోర్జరీ= నాలుగు జరీ (చీరలు)

***

## అదృష్టం

"ఒకే విషయంలో అదృష్టానికీ దురదృష్టానికీ తేడా ఏమిటి? చెప్పగలవా" అడిగాడు భాస్కర్.

"నువ్వు భారతితో కలిసి రెండేళ్లు పార్కులకు, సినిమాలకు తిరిగావనుకో అది అదృష్టం. కర్మకాలి భారతినే పెళ్లి చేసుకుంటా వనుకో అది దురదృష్టం." అన్నాడు నటరాజ్.

***

## ప్రశ్న ♦ జవాబు

"కిశోర్! నీ సెక్రట్రీని
డిస్మిస్ చేసేసావటగా
ఎందుకూ?"
కిశోర్: "కూర్చుని
డిక్టేషన్ రాసుకోమంటే
కుర్చీకోసం
వెతుక్కుంటోంది మరి"

***

## సెల్ఫిష్

"జాలర్లు దానం
చేయరటకదా ఎందుకు?"
"ఎందుకంటే - తాము
'సెల్ఫిష్'"

## చిత్ర భాషణం

ఆమె ఎవరు?-
మిస్సమ్మ-
ఆమెకథ-
అంతులేని కథ
ఐతే-
పోకిరి- జల్సా-ఢీ- చివరకు
మిగిలేది- మండేగుండెలు.

***

## రేటు

"మీపత్రిక రెండురూపాయలేట కదా బాగా పోతోందా?"
"ఆc!... కాని కిలోల్లో "

## SMS

### సరదా మాటల శైలి

"ఇరవై శాతం మంది జనాభా ఇప్పుడు కాఫీ తాగుతున్నారు. అరవై శాతం మంది శృంగారంలో ఉన్నారు. పది శాతం మంది టీవీ చూస్తున్నారు. కేవలం ఓ ఇడియట్ తన సెల్ఫోన్ ఉపయోగిస్తున్నాడు.
(... రాత్రి పన్నెండు అవుతూండగా పంపదగిన ఎస్సెమ్మెస్‌ట!)

# రిపీట్

ఒకావిడ టీవీ ఛానల్ వారికి ఫోన్ చేసి–

"నాకు ఒకే డెలివరీలో అయిదుగురు పుట్టారు. సెన్సేషనల్ న్యూస్‌గా మీ ఛానల్‌లో కవరు చేస్తారా?" అని అడిగింది.

టెలిఫోన్ లైన్లు సరిగ్గా లేకపోవడంతో వినబడక ఛానల్ అతను "మళ్లీ రిపీట్ చేయగలరా మేడమ్" అని అడిగాడు.

"అబ్బే ఇప్పుడే కుదరదండీ. ఇంకో సంవత్సరం పడుతుంది." అని చెప్పి ఫోన్ పెట్టేసిందావిడ.

***

### ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: సగటున స్త్రీకి ఎన్ని పుట్టిన రోజులుంటాయి?

జవాబు: ఒక్కటే! మిగతావన్నీ జన్మదిన వార్షికోత్సవాలు.

# రసాయనం

కెమిస్ట్రీ క్లాసులో టీచర్ సుభాషిణిని అడిగింది.

"మనం ఒక ఇనుప వస్తువును రాత్రంతా వర్షంలో పెడితే ఏమవుతుంది?"

"తుప్పు పడుతుంది టీచర్"

"మరి బంగారం వస్తువును పెడితే"

"తెల్లారేసరికి మాయం అవుతుంది టీచర్"

***

## SMS

### సరదా మాటల శైలి

"ఛో! బాణమా ఛో! నాకు ఎస్.ఎం.ఎస్. పంపిన వాళ్ల బుర్రలో పోయి గుచ్చు"

"ఏమి తిరిగివచ్చావ్?"

"సారీబాస్! వాళ్లకి బుర్రలేదు."



# మంచి పేరు

తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ దగ్గరకు వెళ్లి ఒకతను "సార్! మీ దగ్గర ఏదైనా ఓ మంచి పేరుంటే అమ్ముతారా?" అని అడిగాడు.

"అదేంటి అలా అడుగుతున్నావు? ఆశ్చర్యంగా ఉందే!"

"మరేం లేదు సార్. మా డాడీ మీలాంటి పెద్దల దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలి అని చెప్పారు అందుకని."

ఆః!!



## క్షీరాయనమః

పాలక్యానుకు శివకేశవులిద్దరి చిత్రాలు అతికించి వుండడం చూసి వాడికకు పాలు పోసే అతనిని "ఇదేమిటి?" అని అడిగాడు ఇంటి యజమాని.

'మా వ్యాపారానికి ఆ శివకేశవులిద్దరూ మా బాగా సాయం చేత్తారండి' అన్నాడతను. 'అదెలా?'

'విష్ణువు వుండేది పాలసముద్రంలో. గంగ వుండేది శివుడి నెత్తిమీద. ఆ రెంటినీ కలిపితేనే కదండీ మా వ్యాపారం."

***

## పురాణ హాస్యం

విష్ణువు బ్రహ్మతో "ఈ రహస్యం మూడో కంటివాడికి తెలియకూడదు."

శచీదేవి ఇంద్రుడితో :"అబ్బ ! ఒళ్ళంతా కళ్లు చేసుకుని అలా చూడకండి సిగ్గేస్తోంది."

***

### SMS

**సరదా మాటల శైలి**

నేను చందమామను చూశాను
ఎంతో అందంగా ఉంది
నేను నీమొహం చూశాను..
తప్పలేదు... నేను మళ్లీ
చందమామనే చూశాను.

### ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: సగం యాపిల్‌పండులాగా ఆమె దగ్గర కనిపించేది ఏది?

జవాబు: మిగతా సగం యాపిల్‌పండు.

## రాంగ్‌సిగ్నల్

ఓ అమ్మాయి కారు డ్రైవ్ చేస్తూ మాటిమాటికీ తనచేతిని బయటకు పెడుతోంది. ఆమె తన కారుని మలుపు తిప్పబోతోందని వెనుక కారులో వస్తున్నతను చాలా సార్లు స్లో చేసి చివరకు తిక్కరేగి స్పీడ్‌గా ఓవర్ టేక్ చేసి ముందుకొచ్చి "ఏంటండీ ఇది.. ఇంతకీ మీరు ఎప్పుడు కారు టర్న్ చేస్తారు" అంటూ విసుక్కున్నాడు.

"అయ్యో! మీరు తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను నెయిల్‌పాలిష్ ఆరబెట్టుకుంటున్నా అంతే" అంది ఆ అమ్మాయి, తన గోళ్లరంగుని చూసుకుని మురిసిపోతూ.

# మాట మారింది



శేఖర్, రోజా కలసి తిరిగారు–
రోజాకి నెల తప్పింది.
'మాట మార్చి ఇంత మోసం చేస్తావనుకోలేదు శేఖర్' అంది రోజా శేఖర్ పెళ్లాడనన్నాడని.
'నువ్వే మాట మారుస్తున్నావ్! లేకపోతే మొన్నటిదాకా నన్ను ప్రేమిస్తున్నానని అన్నదానివి ఇప్పుడు పెళ్లాడమని అనడం మాట మార్చడం కాదా' అని దబాయించాడు శేఖర్.

## SMS

### సరదా మాటల శైలి

నర్సుని ముద్దెట్టుకోవద్దు: నెక్స్ట్‌ప్లీజ్ అంటుంది.
పోలీసు యువతిని ముద్దాడవద్దు: హ్యాండ్సప్ అంటుంది.
టీచర్ని ముద్దెట్టుకో: రిపీట్ రిపీట్ ఫైవ్‌టైమ్స్ అంటుంది.

# నానో నేనో



పల్లెటూరి రోడ్డు మీద ఓ చిన్న కారు ఆగి ఉంది. ఓ గాడిద దానికేసి ఆశ్చర్యంగా చూసి 'నువ్వెవరు' అని అడిగింది.
"నన్ను నానో కారు అంటారు" అంది ఆ చిన్నకారు అతి గర్వంగా
'మరినువ్వో' అని అడిగింది.
గాడిద అటూ ఇటూ చూసి మెల్లిగా 'నేను గుర్రాన్ని' అంది.

# హజ్బెండ్

రీటా విల్సన్‌ని చూసి–
'మీరు అచ్చు నా నాలుగో హజ్బెండ్ లాగే ఉన్నారు' అంది.
'వామ్మో!...మీరునాలుగుసార్లు పెళ్లిచేసుకున్నారా?' అడిగాడు విల్సన్.
"అబ్బే లేదండీ మూడుసార్లే"

## స్వయంగా

"గోపీ! మీ ఆవు పాలిస్తుందా?" అడిగాడు మాస్టారు.
"అదివ్వదు సార్ మనమే పితుక్కోవాలి" అన్నాడు గోపి.

## హిటి ంగ్లీషు (ఈ భాషే వేరు)

Though say : దోసె
Chest Air : ఎదగాలి
నాటు వైద్యం : Not వైద్యం అంటే వైద్యం కాదు
100ద్దీన్ : నూరుద్దీన్

***

## త్యాగి

"నీకు తెలుసా.. తనకు చెందవలసిన వాటిని తగ్గించుకుని పక్కింటి వాళ్లకి నిర్మోహమాటంగా ఇచ్చేయగల త్యాగి ఒక స్త్రీయే నోయ్"

"అదెలా?"

"తన వయస్సు కనీసం పదేళ్లు తగ్గించుకుని పక్కింటామె వయసులో కలిపి వెంటనే చెప్పేది తనే కదా?"

***

## నో ప్రాబ్లం



యువ ఎంపిగారి కొడుకు అయిదు రూపాయలబిళ్ల మింగేశాడు.

ఎం.పి.: "డాక్టర్‌గారు! నాకు భయంగా ఉంది. వెంటనే వైద్యం చేయండి ఏమౌతుందో ఏమిటో?"

డాక్టర్: "మొన్న విశ్వాస తీర్మానం సందర్భంగా పార్లమెంటులో కోట్లుమింగిన మీరే దుక్కలా ఉన్నారు. అయిదు రూపాయలు మింగిన మీ వాడికేం అవుతుందండీ. డోంట్ వర్రీ! ఏం కాదండీ."

**SMS**

**సరదా మాటల శైలి**

నిన్ను కలిసేదాకా నాకు
నవ్వడమంటే ఏమిటో తెలీదు
అది కూడా
కారణం లేకుండా

## కంగారు



పుట్టింటికి వెడుతూ
మొగుడితో అంది భార్య-
"చేరగానే వెంటనే టెలిగ్రాం ఇవ్వనా
కంగారు పడకుండా"
"నేను కంగారు పడకుండానా!
వద్దులే ఇక్కడికి వచ్చే ముందు టెలిగ్రాం
ఇవ్వు చాలు"
అన్నాడా పతిదేవుడు తడుముకోకుండా.

***

## పెళ్లి కబుర్లు

భార్య: "ఏమండీ! మన పెళ్లి ఐదురోజులు ఘనంగా జరిపించిన పేరయ్యశాస్త్రి నిన్న రాత్రి చనిపోయాట్ట"

భర్త : "అనుకుంటాం గాని డార్లింగ్! చేసిన పాపం ఊరికేపోతుందా...?!"

## హి ఒంగ్లీషు టి (ఈ భాషే వేరు)

లైలా : LIE LAW అబద్ధపు న్యాయం
RAPE TEA: రేపటి
RAW COME D: రాకండి
YOUR COME PEOPLE : నీరాజనం
TAIL DOT : తోకచుక్క

## ప్రశ్న ♦ జవాబు

భార్య: ఈ సంగతి మీకు తెలుసా? చాలా ప్రమాదాలు వంటింట్లోనే జరుగుతాయట (అంది వడ్డిస్తూ).

భర్త: తెలుసు. వాటిలో కొన్నింటిని మేం తినవలసి ఉంటుంది కూడా.

## సందేహం

పులి వేషం వేసి కుర్రాడు ఇంటికొచ్చాడు. అమ్మ చెప్పిన మాటవిని–

'అమ్మా ! మనం అన్నం తినేది చేతులతోనే కదా' అని అడిగాడు.

'అవును బాబూ! ఏం?'

'మరి .. కాళ్లు కడుక్కుని రా.. అన్నం తిందువుగాని అంటారేమిటి?'

## కొందరున్నారు

"మగాళ్లందరూ ఫూల్స్!" అంది పద్మ

"అలా అనకు! వాళ్లలో పెళ్లిచేసుకోని వారున్నారు" అంది మాధవి.

## SMS

### సరదా మాటల శైలి

ఇండియాను మొత్తం సోనియా గాంధీ ఒక SMSతో నడిపిస్తోంది ఆ SMS ఇవ్వడం వల్లే ఆవిడకు అంత గౌరవం.

ఆ SMS ఏమిటంటారా?

S = సర్దార్
M = మన్మోహన్
S = సింగ్

## చిత్రభాషణం



ఆమె – ఇంట్లో శ్రీమతి
వీధిలో కుమారి–
అతడు– ఇంట్లో రామయ్య
వీధిలో కృష్ణయ్య–
ఇద్దరూ ఇద్దరే – ఒకే
కుటుంబం.

## ఫస్ట్‌క్లాస్

"ఇవాళ మా అబ్బాయి ఫస్ట్‌క్లాస్‌లో వచ్చాడు. తెలుసా?".

""వెరీగుడ్! ఎందులో వచ్చాడు?".

""రాజధాని ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో వచ్చాడు"

## హోటల్ తిండి

"దసరా కదా అని మా అవిడతో ఇవాళ హోటల్‌లో ఏదీ తినద్దని చెప్పా. ఇంట్లో చేస్తుందనే ఆశతో."

"అయితే ఏమయింది."

"ఏమవుతుంది? హోటల్‌లో తినద్దు అన్నానని పార్శిల్ తెప్పించింది. ఇంట్లో తిన్నాం."

## హి ంగ్లీషు (ఈ భాషే వేరు)
టి

చండామార్కులవారు= ఛండాలంగా మార్కులు వేసేవారు.

ENEMY THE =8

BUY NAILS = కొనుగోళ్లు

$A_2$= ఎక్కడకు

$E_2$ = ఇక్కడకు

FIFTH CHARACTER: పంచపాత్ర

## చిత్రభాషణం



పెళ్లాం ఊరిళితే– రాఘవేంద్ర – మన్మథుడు– ఐతే – వింత దంపతులు– అప్పుడప్పుడు– పూల్స్– ఎవరికి వారే యమునాతీరే – చివరకు మిగిలేది.

## ప్రశ్న ♦ జవాబు

భార్య: "చాలామంది ఆడవాళ్లు చీరలకు ఫాల్స్ లేకపోతే కట్టరు ఎందుచేత?"

జవాబు: "అదో ఫాల్స్ ప్రిస్టేజి."

## తెలుసుకోండి

మహారాజు: (చప్పట్లు చరుస్తూ) ఎవరక్కడ?

సైనికుడు: ఓ రెండడుగులు ముందుకేసి పక్కకు తిరిగి చూడండి ప్రభూ! ఎవరో తెలుస్తుంది.

## SMS

### సరదా మాటల శైలి

నీ చుట్టూ ఉన్నవారు
నిన్ను కిందకు లాగచూస్తుంటే
అందుకు గర్వించు
ఎందుకంటే
వారికంటే ఉన్నతిలో
ఉన్నావనడానికి
అదే నిదర్శనం

# SMS

## సరదా మాటల శైలి

విమానం వస్తోంది
... చూడు.... చూడు.. చూడు
.. వెళ్లిపోయింది. కూడా! నీ పిచ్చిగానీ విమానం వస్తోందంటే ఆకాశంలోకి చూడకుండా మొబైల్ చూస్తూ నీలా ఎవరూ కూచోరు తెలుసా!



## చిత్ర భాషణం

ఒక రాధ
ఇద్దరు కృష్ణులు–
ఇదెక్కడి న్యాయం–
బాబు – ఒక్కడు–
ఒకే ఒక్కడు– అతడు–
ఒక్కడు చాలు– ఊరికి
మొనగాడు–
మగధీరుడు

## ఎక్కడ్నుంచి

'ఒరే ప్రసాద్ నీకు ఫోనొచ్చింది' అన్నాడు రాంబాబు.
ప్రసాద్: 'ఎక్కణ్ణుంచి?'
రాంబాబు: 'టెలిఫోన్ వైర్లోంచి'
ప్రసాద్:??!!

## ఎంతమాట

'సార్ ! మేనేజరుగారు మిమ్మల్ని'రమ్మ'న్నారు.'
'అంతమాటన్నాడా! అయితే నేను ఆయన్ని బ్రాందీ అన్నానని చెప్పు ఫో!"

## గుర్తు

'ఒకావిడ రైల్లో ప్రయాణం చేస్తూ జనగామ వచ్చిందా.' అని అడిగింది. కంపార్ట్‌మెంట్ కండక్టర్‌ని. 'ఇంకారాలేదు. వచ్చినప్పుడుచెబుతా' అన్నాడా కండక్టర్. ఆవిడ మాటిమాటికీ "జనగామ వచ్చిందా" అనిపీక్కు తినడం మొదలెట్టింది. 'వస్తే చెబుతా తల్లీ' అన్నాడు సహనాన్ని కోల్పోకుండా ఆయన. కండక్టర్ వేరే హడావుడిలో పడేసరికి జనగామ దాటిపోయింది. అతగాడు సారీ సారీ అని, చిన్న స్టేషన్ రాగానే చైను లాగి 'ఇదేనమ్మా జనగామ దిగండి' అని ఆవిడ సామాను దింపబోయాడు. 'దిగక్కర్లేదు నాయనా? మా కోడలు జనగామ రాగానే మందుబిళ్ల వేసుకోమని కొండగుర్తుగా చెప్పింది. కాసిని మంచినీళ్లు తెచ్చిపెట్టు నాయనా! మాత్ర వేసుకుంటా' అంది తాపీగా ఆవిడ.

## బెటర్

'మన పెళ్లికి మా ఇంట్లో ఛస్తే
ఒప్పుకోరు'
'మా ఇంట్లో కూడా అంతే'
'అయితే ఏం చేద్దాం?'
'పారిపోదాం'
'ఎక్కడికి?'
'నువ్వు మీ ఇంటికి, నేను మా ఇంటికి"

***

## బిల్లు నాకెందుకు

"మీకు వచ్చిన రోగం
వంశపారంపర్యంగా వచ్చింది.
దానికి మీరేం చెయ్యగలరు
చెప్పండి" అన్నాడు డాక్టరు.
"అయితే బిల్లు మా తాతయ్యకి
పంపండి డాక్టర్" అన్నాడు సాయి.

***

## లోకం పోకడ

"ఛఛ లోకం మరీ
పాడైపోతోందిరా."
"ఏమైందేమిటి"
"నేనొకడిని కత్తితో బెదిరించి
డబ్బులడిగితే
వాడు తుపాకి చూపించి నా కత్తి
పట్టుకుపోయాడు."

***

## SMS

### సరదా మాటల శైలి

నీలో ఓ విషయం నాకు చాలా
నచ్చుతుంది. అదేంటంటే నువ్వు ఏ
ఎస్.ఎం.ఎస్. పంపించినా
మనసుతో పంపిస్తావ్......
నీ కసలు బుర్ర వుంటే కదా
ఎస్.ఎం.ఎస్. పంపడానికి.

## కానుక

ఓ అంధుడు బస్టాండు దగ్గర నించుంటే ఓ కుక్క వచ్చి అతని కాలిని స్తంభం చేసుకుని మూత్రం చేసింది. ఆ అంధుడు జేబులోంచి బిస్కట్ తీశాడు. అది చూసి దూరంగా ఉన్న ఒకతను పరుగున వచ్చి 'మీరు అది చేసిన పనికి అలా బిస్కట్ ఇస్తే దానికి ఎప్పటికీ బుద్ధిరాదు' అన్నాడు. 'నేను దాని మూతి ఎక్కడ ఉందో తెలుసుకుంటే ఈడ్చిపెట్టి దాని వెనకాల తన్నవచ్చని బిస్కట్ తీశానంతే' అన్నాడా అంధుడు.

# ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: పెళ్లీ పెటాకులు లేకుండా ఎదిగిన కూతురిని గుదిబండ అంటారు సరే! మరి ఉద్యోగం, సద్యోగం లేకుండా ఎదిగిన కొడుకు?

జవాబు: అనకొండ.

## మార్చాలి మరి.

'మొత్తం ప్రపంచంలో నా అంత అందగత్తె లేదంటారు మా ఆయన'
'కళ్లజోడు మార్పించుకోమని చెప్పలేకపోయావా?'

## చిత్రభాషణం



వెంకి– రాజా–
బ్రహ్మాచారులు–
నిజం –
ఒట్టేసి చెబుతున్నా–
ఒట్టు! ఈ అమ్మాయి ఎవరో
తెలీదు – ఎవడిగోల వాడిదే.

## ధర్మం

"అమ్మా ! కాలు విరిగింది. ఏ పనీ చేయలేను. ధర్మం చేయండి తల్లీ" ఓ ఇంటి ముందు నిలబడి బిచ్చగాడి కేక.

"కాలు ధర్మం చేయటం నా వల్లకాదు గానీ, ఓసారి జైపూర్ వెళ్లిరా నాయనా" ఆ తల్లి సమాధానం.

## గుర్తుకొస్తున్నాయి...

ఇంటికి పరిగెత్తుకుంటూ పరిగెత్తుకుంటూ వెళ్లాడు రామలింగయ్య.

ఇంటికి రొప్పుకుంటూ వచ్చిన భర్తను చూసి 'ఏం కారు ఏమయ్యింది?' అని అడిగింది అతని భార్య శకుంతల.

'నువ్వేగా నేనెప్పుడు జ్ఞాపకం వచ్చినా పరుగెత్తుకుంటూ వచ్చేయండి అని చెప్పావ్' అన్నాడు రామలింగయ్య.

## SMS

### సరదా మాటల శైలి

ప్రతిరోజు ఉదయం లేవగానే
నీ వంటి స్నేహితుడు అందరికీ
లభించాలని ఆ భగవంతుడిని
ప్రార్థిస్తాను....
లేకపోతే నేనొక్కడినే ఎందుకు
ఇబ్బందుల పాలవ్వాలి?

# ప్రసంగకళ

విలేఖరి: 'మీరు పూర్వం వేదికలపై చాలా తక్కువ ప్రసంగించేవారు. పెళ్లయ్యాక విజృభించేస్తున్నారు. .. ఏంటి సంగతి?'
వక్త: 'ఏముంది.. ఇంట్లో అవకాశం లేక.'

## స్టార్టింగ్ జీతం

"నిన్ను కారు డ్రైవరుగా
నియమిస్తున్నాను.
స్టార్టింగు జీతం రెండువేలు
సరేనా?" అన్నాడు
సర్దార్‌జీతో యజమాని.
"మీరు చాలా గ్రేట్ సార్
స్టార్టింగ్ జీతం ఓకే. ఇంతకీ
డ్రైవింగుకు జీతం
ఎంతిస్తారు?"

***

## ప్రశ్న ♦జవాబు

ప్రశ్న: ఎక్కడ దురద పుట్టినా అక్కడ గోక్కోగల ప్రదేశం ఏది?
జవాబు: ఇల్లు.

***

## ఇటు చూడు

లేడీబాస్ దుర్గకు ఉద్యోగి జయపాల్ మీద చాలా కోపం వచ్చింది.
దుర్గ కోపంగా "ఎప్పుడయినా గుడ్లగూబ మొహం చూసావా?" అంది.
జయపాల్ తలదించుకుని "లేదుమేడం" అన్నాడు.
"అలా తలదించుకు చూస్తావేం? నామొహంలోకి చూడు"అంది ఆవిడ.

## SMS

### సరదా మాటల శైలి

ప్రపంచం అంతా రంగుల్లో గిర్రున
తిరుగుతూ తిరుగుతూ తిరుగుతూఉంటే
నీ గుండె ధడక్ ధడక్ మని
కొట్టుకుంటూంటుంది.
అది 'ప్రేమే'అనుకుంటున్నావు కదూ!
పిచ్చోడా కాదు
దాన్ని హై బి.పి. అంటారు.



## లాజిక్

'నా దగ్గర లెక్కలు వచ్చిన చిలక ఉందిరా..'
"నిజమా?" "అవును
రెండులోంచి రెండు తీసేస్తే
ఎంత అని అడిగితే ఏం
మాట్లాడలేదు మరి."

## SMS

### సరదా మాటల శైలి

వాన పడడం వల్ల అంతా అందంగా ఉంది. వొట్టి పువ్వులే కాదు గడ్డి కూడాను. వానకు అందంగా మార్చే ఇంతప్రభావం ఉన్నప్పుడు .. నీ మీద వాన పడితే ఎంత బాగుంటుందో కదా..



### చిత్రభాషణం

వరకట్నం? –
అల్లుడుగారూ –
ఇదెక్కడిన్యాయం? –
మామగారు –
డబ్బెవరికి చేదు?!

## మన మహాత్ముడు

"వాడేంట్రా నేను గాంధీని అంటూ తెగ ప్రచారం చేసేసుకుంటున్నాడు."
"ఎవడో ఒకడు నేనే గాడ్సేని అని కాల్చి పారేస్తార్లే బాధపడకు."

## ఎక్కువ కాదు

"టైమెంత?"
"పన్నెండు"
"అంతేనా? ఇంకా ఎక్కువ అయిందని అనుకున్నానే"
"అంతకన్నా ఎక్కువ అవదు."
"ఎందుకేంటి?"
"పన్నెండు తర్వాత వచ్చేది ఒకటే కదా.!"

## నాస్తికం- ఆస్తికం

"తొందరగా దూకేయ్ అవతల పోలీసులు వచ్చేస్తున్నారు."



"నీకేమైనా పిచ్చా? మనం ఇప్పుడు పదమూడో అంతస్థులో ఉన్నాం?"
"పదమూడో నెంబరు, ఏడో నెంబరు అంటూ మూఢనమ్మకాలు.. ఛాదస్తాలు పెట్టుకోకు .. దూకేయ్" అంటూ కసిరాడు ఆ నాస్తిక దొంగ.

## చూద్దామని

యశోద: "కృష్ణా! ఎందుకా 'బటర్' ను అలా ఎగరేస్తున్నావ్?"
కృష్ణుడు: "బటర్ ఫ్లై చూద్దామని మమ్మీ!"

## హిటి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)

SIX OUT: ఆరు బైట
అరవై: సగం ఎందుకు
పదివేలు: పది మార్గాలు
కట్‌పీస్ : కత్తిరించబడిన శాంతి
EIGHT WET: అష్టాచెమ్మా.

## SMS

### సరదా మాటల శైలి

మొబైల్ ద్వారా కాకుండా పావురం ద్వారా మెసేజ్ పంపించుకోవాలని మూర్తి, నిర్మల నిర్ణయించుకున్నారు. మరునాడు మూర్తి దగ్గరకు పావురం వొట్టినే వచ్చింది. ఏమిటిది అని కోపంగా అడిగాడు మూర్తి, నిర్మలని పిలిచి.
“ఆ మాత్రం తెలీదా? ఇది మిస్స్‌డ్‌కాల్ అంది నిర్మల.



## చిత్రభాషణం

బాబు- ఒక్కడు- ఒకే ఒక్కడు- ఒక్కడు చాలు- కాలాంతకుడు- అదృష్ట జాతకుడు -విజేత

### ప్రశ్న♦ జవాబు

ప్రశ్న: ప్రపంచంలో అన్నిభాషల్లోని దేన్నయినా చెప్పగానే తిరిగి యథాతథంగా అప్పచెప్పగలిగేది ఏమిటో తెలుసా?
జవాబు: ప్రతిధ్వని.

## కావాల్సింది

ఈవినింగు పార్టీ జరుగుతోంది. ఒకామె పార్టీ ఇస్తున్నావిడ దగ్గరకు వచ్చింది.
“ఇందాక ఓ అందమైన అమ్మాయి కూల్‌డ్రింక్స్ ఇస్తూ కనబడింది. ఆ అమ్మాయి ఎక్కడ?”
“ఏం మీకు కూల్ డ్రింక్ కావాలా?”
“అబ్బే మా ఆయన కావాలి.”

***

## నైపుణ్యం

ఒళ్లు పడుతున్న నౌకర్ని అడిగాడు సుందరయ్య-
“బావుందిరా? ఇంతకుముందు ఎక్కడ పనిచేసేవాడివేంటి?”
“చెబితే ఏం అనుకోరుగా..” “అనుకోనులే! చెప్పు.” “మా ఊరి చెరువులో గేదెల్ని కడిగే వాడినండయ్యా.”

## హై ంగ్లీషు...(ఈ భాషే వేరు) టి

SEVENTY : ఏడు టీలు

దేవుడు De WOOD =

కట్టెలు ఇయ్యి

ఉప్మా: UP MA ఎత్తున తల్లి

ఏబ్రాసి: (ఎ బ్రా సి) ఒక బ్రా చూడు

కబ్జా: (కబ్ జా) ఎప్పుడు వెళ్లటం

## సన్నాహాలు

"పెళ్లిరోజు వధూవరులు పాణిగ్రహణం చేస్తారెందుకు?"

"అది ఓ ఫార్మాలిటీ. మల్లయుద్ధానికి ముందు జెట్టీలు చేతులు కలుపుకోరూ! ఇదీ అంతే!"

యువతీ
యువకులు
భార్యాభర్తలు
కాకముందు
మాట్లాడుకునేది
స్వీట్ నథింగ్స్.
భార్యాభర్తలు
అయ్యాక
నథింగ్ స్వీట్.

## ప్రశ్న♦ జవాబు

ప్రశ్న: "కోడి - గుడ్లు ఎందుకు పెడుతుంది?"

జవాబు. "పడవేస్తే విరిగిపోతాయని."

## రాజకీయం

రాజకీయ పార్టీ టిక్కెట్లు ఇచ్చేందుకు ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

ఇద్దరు అభ్యర్థులు వచ్చారు.

"ఒక వ్యక్తి దాహంతో బాధ పడుతున్నాడు.. ఏం చేస్తావు" అడిగాడు పార్టీ అధ్యక్షుడు.

"నీళ్లు తాగిస్తాను.." చెప్పాడా అభ్యర్థులలో ఒకతను.

"నీళ్లు తాగిస్తానని హామీ ఇస్తాను." అన్నాడు రెండో వ్యక్తి.

టికెట్టు అతన్నే వరించింది.

## SMS

### సరదా మాటల శైలి

మగవాడిని సృష్టించి దేవుడు విశ్రాంతి తీసుకున్నాడు.

ఆడదాన్ని దేవుడు సృష్టించాక .. ఎవరికీ విశ్రాంతి లేకుండా పోయింది.

## పెదవికాటు

రెండుపాములు కలుసుకున్నాయి. అందులో మొదటిది అంది కదా-

"నేను విషసర్పం కానని తలుస్తాను" అంది ఆశగా.

రెండోది: "ఎందుకలా?" అంది.

మొదటిది "నేను నా పెదవి కొరుక్కున్నాలే అంచేత" అంది.

## వెరిఫికేషన్

"వర్షం పడేటప్పుడు మెరుపులు ఎందుకు వస్తాయంటావ్" "భూమి ఎక్కడయినా తడవకుండా మిగిలిపోయిందేమోనని ఇంద్రుడు లైట్ వేసి పరీక్ష చేస్తుంటాడేమో బహుశా"

## వెయిట్ ప్లీజ్

"సర్వరూ! మినపట్టుకి ఆర్డరిచ్చి అరగంట అయింది తీసుకురావేం?"

"ఒక్క అట్టుకి మినుములు నానబోయడం కుదరదండీ?..కనీసం ఇంకో నలుగురైనా రానీయండి మరి."



## మాత్ర- ఎఫెక్ట్

"గర్భనిరోధక మాత్ర తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్‌లు రావచ్చు. అది తీసుకోక పోతేనో.." "'ఫ్రంట్ఎఫెక్ట్' రావచ్చు."



## చిత్రభాషణం

* ఈశ్వర్ - అమృత- మనసు తెలుసుకో-
* వీడెవడండీ బాబూ- అతడు- - యమ జాతకుడు
* ఆమె - బంగారు గాజులు- ముక్కుపుడక - గోల్ మాల్



## ఇది ఏ రాగమో!

"కాస్త నా చెవి చూడండి డాక్టరు గారూ!"

"మీరు పొరబడ్డారు. నేను సంగీతంలో డాక్టరుని అంతే."

"అందుకేనండీ మీ దగ్గరకొచ్చింది. నా చెవిలో అస్తమానం ఝుంఝుం అని ఏదో రాగం వినిపిస్తోంది. అదే రాగమో మీరైతేనే కచ్చితంగా చెప్పగలరని మరి."

**హై ంగ్లీషు ... (ఈ భాషే వేరు)**
**టి**

సర్ ప్రైజ్: సార్ ఇచ్చిన ప్రైజ్
100నం= వందనం
SO BADAY : (శోభాడే)
అందువల్ల చెడ్డరోజు

## ప్రశ్న♦జవాబు

ప్రశ్న: అడవిలో ఎలుగుబంటికి అంత జుట్టు ఎందుకుంటుంది?
జవాబు: పాపం అడవిలో క్షవరం చేసేవాళ్లెవరూ ఉండరుగా.

## చిత్రభాషణం



** ఆగస్టు 15- జెండా పండుగ- వందేమాతరం- ముంబయ్- దేశద్రోహులు- సాక్షి - దేశోద్ధారకులు- కలసి ఉంటే కలదు సుఖం-

### అదీ విషయం

‘‘నువ్వు ఇంత అందంగానూ అదే సమయంలో ఇంత తెలివి తక్కువదానిగానూ ఎలా ఉంటున్నావో నాకు అర్థం కావడం లేదు’’ అన్నాడు శోభతో భర్త శంకర్.

“చెప్పమంటావా!దేవుడు నన్ను అందంగా పుట్టించాడు. నువ్వు నా పట్ల ఆకర్షితుడివి అవుతావని. అదే దేవుడు నన్ను తెలివితక్కువదాన్ని చేశాడు. నేను నీ పట్ల ఆకర్షితురాలిని అయ్యేందుకు’’ అంది భార్య శోభ.

### SMS

#### సరదా మాటల శైలి

“సంతోషమార్గం చాలా సన్ననిది. ఇద్దరు వెళ్లలేరు. ఇద్దరూ ఒకటైతే తప్ప.

ఆ రోడ్డుముందు నీకోసం ఎదురు చూస్తూంటాను.”

### డబుల్

“ఓ వంద రూపాయల కాగితం రెట్టింపు చేయడం ఎలా?”
“ఏంఉంది? వెరీ సింపుల్! మడిచి జేబులో పెట్టుకో, కాగితం రెట్టింపవుతుంది.”



**పూతరేకులు** **సుధామ**

## SMS

### సరదా మాటల శైలి

"అది చేయడానికి ఎక్కడైనా బాగుంటుంది. మంచం మీదగానీ సోఫాలోగానీ, ఆఖరికి బాత్‌రూంలో గానీ ఎక్కడయినా సరే! ఎవరు చేస్తున్నా నిరోధించవద్దు. అదే దైవప్రార్థన. (భగవంతుడు నీ వక్రబుద్ధిని రక్షించుగాక!)

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: ఒకళ్లను సస్పెన్స్‌లో పెట్టాలంటే నువ్వేం చేస్తావు చెప్పు?

జవాబు: ఓ అదా! రేపు చెబుతా లెండి.

***

## నిగ్రహం

"నాలుగు రోజులుగా ఏం తినలేదమ్మా" అన్నాడు ముష్టివాడు ఆ ఇంటి ఇల్లాలితో–

"నీకున్న నిగ్రహం నాకుంటే ఎంత బాగుండేదో" అంది లావుపాటి పిన్నిగారు నిట్టూరుస్తూ.

***

## సంఖ్య

"నీ కుటుంబ సభ్యులు ఎంతమంది?" అడిగాడు కళాకృష్ణను కుటుంబ నియంత్రణ అధికారి–

'నలుగురం' అన్నాడు కళాకృష్ణ.

'వెరీ గుడ్! మీరిద్దరు, మీకిద్దరు పిల్లలన్న మాట.'

'అబ్బే కాదండీ! నేను, నా ముగ్గురు భార్యలు' చెప్పాడు కళాకృష్ణ.



## వైద్యం

చింటూ: "ఏమిత్రా! ఆ నీటి కుళాయికి విక్స్ వేపరబ్ పట్టిస్తున్నావేంత్రా?"

డుంబు: "పాపం రాత్రి నుంచీ ఒకటే కారుతోందిరా! అప్పటికీ పైపులో యాస్పిరిన్ మాత్రలు కూడా వేశాననుకో"



### ఆగలేరూ

గాఢనిద్రలో ఉన్న భార్యను సుందరం నిద్రలేపాడు–

"రాజ్యం! రాజ్యం! నాకు బ్రహ్మాండమైన కల వచ్చిందోయ్, నాకు లాటరీలో పది లక్షల రూపాయలు వచ్చాయట."

"మరెందుకు అప్పుడే లేపారు? ఆ పది లక్షలూ బ్యాంకులో వేసిన తర్వాత లేపలేకపోయారా?" చిరాగ్గా అంది రాజ్యం.

***

## హి టి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)

కాంగ్రేసు: మౌనంగా వయ్యారాలు పోయేది.
భాజపా: భారంగా జపాలు చేసేది.
టీడిపి:టీ కోరుకునేది.
సీ పిఎం: చూడు ప్రధానమంత్రిని.
లోకసత్తా: తక్కువే అయినా అత్తమీద కసిగలది.

***

## స్నేహం

"స్నేహితుడికి, ప్రాణస్నేహితుడికీ తేడా ఏమిటి?"
"మనం ఆసుపత్రిలో ఉన్నప్పుడు "ఎలా ఉందిరా" అని వాకబు చేసేవాడు స్నేహితుడు. "నర్సు ఎలా వుందిరా" అని వాకబు చేసేవాడు ప్రాణ స్నేహితుడు.

## SMS

### సరదా మాటల శైలి

వరమ అందవికారంగా ఉన్నానని నన్ను పోలీసులు అరెస్టు చేశారు. నువ్వు పోలీసు స్టేషన్‌కు వచ్చి వాళ్లు తప్పు చేశారని నిరూపిస్తావు కదా!

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "వెన్న గురించి నువ్వేదయినా" జోక్ వింటే ఏం చేస్తావ్?
జవాబు: "నీకు ఇష్టంగా! తప్పకుండా నీకు రాస్తాలే"

## సన్‌ఫ్లవరాయిల్

డాక్టరు దగ్గరకు భర్తను తీసుకొచ్చి ఇల్లాలు ఇలా గోడు వెళ్లబోసుకుంది–
"వెలుతురు వైపు వారికి తెలియకుండానే, బుర్ర తిరిగి పోతోందండి డాక్టరుగారు"
డాక్టరు: "ఆ పొద్దుతిరుగుడు పువ్వు నూనె ఎక్కువగా వాడడం మానేయండి మరి."

## అనుభవం

సేల్స్‌మెన్ ఉద్యోగం కావాలని వచ్చిన వేణుని కంపెనీ మేనేజర్ అడిగాడు–
"అమ్మకాలు చేయడంలో నీకేమైనా అనుభవం ఉందా."
వేణు: బ్రహ్మాండంగా ఉంది సార్! నా వాచీ, ఉంగరం, మా ఆవిడ నగలు, మా పక్కింటి వారి టీవీ, దొరికిన ప్రతి సెల్‌ఫోనూ అమ్మేశాను. ఉద్యోగం ఇస్తారా సార్!"

***

## పెయింటింగ్

"అబ్బ! చంద్ర పెయింటింగు అద్భుతంఅనుకో! ఇంతకీ ఇది సూర్యోదయమా? సూర్యాస్త మయమా? ఏదంటావ్" అడిగాడు సరసిని బాలి.

"ఖచ్చితంగా సూర్యాస్త మయమే అయ్యుంటుంది. చంద్ర పొద్దున్న తొమ్మిదైతే గాని లేవడని వాళ్లావిడే చెప్పింది అన్నాడు" సరసి.

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "ప్రభుత్వాఫీసులో చేతులు తడపడం ఎందుకు?"

జవాబు: "పనులు శుభ్రంగా జరగాలిగా మరి"



## ఆ కాస్సేపు...

"వాళ్లిద్దరికీ క్షణం పడదు. ఆదర్శదంపతులని వారికి బిరుదు ఎలా ఇచ్చారంటావ్?"

"పోటీ జరుగుతున్నంత సేపు ప్రశాంతంగా ఉన్నది వాళ్లేనట మరి!"

## SMS

### సరదా మాటల శైలి

నేను పుట్టిన నాడు దయ్యం అంది కదా – "ఛ! ఇంకో దేవుడు తయారు"
నువ్వు పుట్టిన్నాడు దయ్యం అంది కదా–
"ఛ! నాకు పోటీ తయారు"

## రుచి

"నాకు లత లిపిస్టిక్ చాలా ఇష్టం! భలేరుచిగా ఉంటుంది" అన్నాడు రఘురాం వెంకట్రావ్‌తో.

మర్నాడు వెంకట్రావ్ రఘురాంతో "నువ్వు చెప్పింది అబద్ధం! తన దగ్గర పది లిప్‌స్టిక్‌లు తీసుకుని తిన్నాను నేను" అన్నాడు వాంతి చేసుకున్న ముఖంతో.

## హి/టి ఒంగ్లీషు ... (ఈ భాషే వేరు)

ఐ మాక్స్: గరిష్ఠ కన్ను
పాలాస్త్రీ పట్టి : పాలు ఇచ్చే స్త్రీ కూతురు
పాలస్తీనా: నేను పాలు ఇచ్చానా?
GUN DAY : గుండె
ఈ మెయిల్: ఈమె అనారోగ్యంతో ఉంది
దా రం: 'రమ్' ని రమ్మని పిలవటం

## SMS

### సరదా మాటల శైలి

హలో! ఓ హెల్ప్ చేయగలవా? నీ ఫోటో ఒకటి తీయించుకుని వెంటనే నాకు పంపించు. ఎందుకంటే నేను పేక ఆడుతున్నాను. పేకలో జోకర్ ముక్క ఎక్కడో తప్పిపోయింది.

## జుట్టు

"నీ జుట్టు చాలా బాగుంది పాపా! మీ అమ్మజుట్టే వచ్చినట్టుంది నీకు" అంది ఓ పాపతో టీచర్. "లేదు టీచర్. మా నాన్న జుట్టే అయ్యుంటుంది, ఆయనికిబట్టతల." అంది పాప అమాయకంగా.

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: 'భూకంపం సమయంలో ఆవుపాలు ఏమవుతాయి?'
జవాబు: "మిల్క్ షేక్"

***

## ఒక్కదాన్నే

కాబోయే అల్లుడిని పిల్లతండ్రి అడిగాడు. "బాబూ ఒక కుటుంబాన్ని పోషించగల స్థోమతుందా?"
దానికి అబ్బాయి "లేదండీ! నేను కేవలం మీ అమ్మాయి పోషణ చూసుకోగలను. మీ సంగతి మీరే చూసుకోవాలి." అన్నాడు కచ్చితంగా.

## హి/టి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)

రైస్‌పీస్ కింగ్= నూకరాజు
డేరింగు= పగటిపూట పెట్టుకునే ఉంగరం
మేనత్త= మేనెలలో బైటకొచ్చే నత్త
గుత్తి1కాయకూర, -1/2టికాయ వేపుడు= గుత్తివంకాయకూర అరటికాయ వేపుడు
,క్షి... చీర= కామాక్షి చుక్కల చీర

## కలలు

ఒకతను సైకియాట్రిస్ట్ దగ్గరకు వెళ్లి "వారంరోజులుగా హ్యాండ్‌బాల్ ఆడుతున్నట్లు ఒకటే కలలండీ" అన్నాడు.
"అమ్మాయిల గురించి కలలు రావా మీకు?"
"నేను హ్యాండ్‌బాల్ ఆడుతోంది వాళ్లతోనే కదా!"

## హి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)
## టి

అట్టడుగు వర్గాలు: పుస్తకం అట్టఅడిగి దానిని తీసి దాచుకునేవాళ్లు

కల రా: స్వప్నమా.. రమ్ము

రోజా: వరస తప్పి పో

బీట్రూటు: బీటు కొట్టడానికి అనువైన మార్గం

చుట్టాలు: చుట్టతాగు భార్య

***

## ప్రశ్న♦జవాబు

ప్రశ్న:"ఎక్కడుందో తెలుస్తుంది కానీ అవసరం పడనిది ఏమిటి?'

జవాబు: "ఫైలు చేసిన కాగితం"

***



## అయితే సరే

"నిమ్మకాయలు ఎలా ఇస్తున్నానన్నావ్"

"రూపాయికి మూడండీ!"

"అబ్బే చాలా ఎక్కువ చెబుతున్నావ్!"

"అయితే రెండే తీసుకోండి."

## నాలుగు

"ఉల్లిపాయలతో సహా అన్ని ధరలూ పెరిగిపోతున్నా ఇప్పటికీ రూపాయికి నాలుగు ఇస్తున్నారు చూసావా" అంది వనజ.

"నాలుగా ఏమిటవి?" ఆశ్చర్యంగా అడిగింది గిరిజ.

"పావలాలు."

## SMS

### సరదా మాటల శైలి

తను రాత్రివచ్చింది
నా శరీరాన్ని ఆక్రమించుకుంది
మీద వాలిపోయింది,
స్పృశించింది
కాటేసి పీల్చింది
చప్పరించింది, మింగింది
తృప్తికలగగానే రివ్వున వెళ్లిపోయింది.
నన్ను మటుకు గాయపరిచింది.
వెధవ దోమని! వెధవ దోమ!!!

## సెక్స్

"నాన్నా సెక్స్ అంటే ఏమిటి?" అని అడిగాడు చింటూ.

వాళ్ల నాన్న కంగారుపడిపోయారు. అయినా అడిగినప్పుడు చెప్పడమే మంచిదని అంతా చాలా వివరంగా చెప్పాడు.

"ఇంత పెద్దగా ఉంది. మరి ఈ స్కూల్ అడ్మిషన్ ఫారంలో సెక్స్ అని ఉన్నచోట ఇదంతా ఎలా రాయాలి నాన్నా?" అని అడిగాడు మళ్లీ చింటూ.

## నెక్ట్స్

"వెయిటింగ్ రూమ్‌లో మనిషి కనబడటంలేదు డాక్టర్" వచ్చి చెప్పింది నర్సు.

"అయితే ఇప్పుడు నాకు చూడడం కుదరదని చెప్పు. నెక్ట్స్ పిలు" అన్నాడు డాక్టరు పరాకుగా.



## కారణం

ఒకరు అడిగారు "నువ్వు బ్రహ్మచారిగానే ఎందుకు ఉండిపోయావు?"

"మా అత్తగారికీ, మామగారికీ పిల్లలు పుట్టలేదు మరి."

***

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "భారత కాలంనాడే కవీంద్రులు సారా తాగగోరే వారని నీకెలా తెలుసు"

జవాబు: "సారమతిన్ గవీంద్రులు ..."

అని నన్నయ్య రాసాడు కదా!

***

## ఎలా

"ఆ ముసలావిడ యవ్వనంలో ఎలా చచ్చిపోయింది?"

"అరవై ఏళ్ల వయసున్నా ముప్ఫై అన్నట్టుగా చెప్పుకుంటూండేది కాబట్టి."

## SMS

### సరదా మాటల శైలి

ఓ పిల్లి.. వెధవ పిల్లి...

కాసేపు పిల్లి... బిజీ పిల్లి..గా

పిల్లి.. కనపడేందుకు పిల్లి... ఇదే పిల్లి...

మంచి పిల్లి... దారి పిల్లి.

(ఇప్పుడు పిల్లి తీసేసి చదువు)

# ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "జనగణమన మన దేశ జాతీయగీతం. మరి ఇప్పుడు మన రాష్ట్ర గీతం ఏమిటి?"

జవాబు: "తెలంగాణమన ... అధినాయక జయహే...."

***

## రుచి

"సారీ సార్! కూరలో బొద్దింక వచ్చిందటగా" అన్నాడు హోటల్ యజమాని కస్టమర్‌తో. "అవునయ్యా! కాని చూసావా! కూర మొత్తానికి బొద్దింకే బావుంది. మీ వాళ్లను కూర చేయడం నేర్చుకోమను" అన్నాడు కస్టమర్.

***

## హి/టి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)

అండర్‌వేర్: దిగువన ఎక్కడ

ఓటు: ఒక రెండు

బార్ ఎట్ లా: బార్‌కు ఎట్లా వెళ్లాలి అని

కాల్ సెంటర్: మధ్యలో పిలిచేయ్

గ్రాహంబెల్: బెల్లు కొట్టడాన్ని గ్రహించేవాడు

ఇంటర్ వెల్: ఇంట్లోని బావి

***

## SMS

**సరదా మాటల శైలి**

నీకోసం ప్రపంచం అంచువరకయినా నేను ప్రయాణిస్తాను.

నువ్వు ఇక్కడే ఉంటానని మాటఇవ్వు చాలు

## ఈగ

చాలాకాలం క్రితం పెద్ద అటవీ ప్రాంతం మీదుగా వెడుతున్న ఓ హెలికాప్టర్‌లో సడన్‌గా ఇంధనం అయిపోయింది. పైలట్ జాగ్రత్తగా దింపాడు.కానీ క్రింద సన్నగా మంట ఉన్న పెద్ద పాత్రలోని నీటిలోకి హెలికాప్టర్ పడింది. అక్కడ స్థానిక అడవి మనుషులందరూ చూసారు. ఆ అటవిక జాతి పెద్ద మాత్రం "నేను త్రాగే సూప్‌లో ఈ ఈగ ఎలా పడింది." అన్నాడు వంట వాళ్లతో కోపంగా.

## చిన్నిళ్లు

"రేషన్‌కార్డు ఇచ్చే పథకాన్ని మంత్రిగారు ఓ రాజ్యంలో అమలులోకి తెచ్చారు. దానికి మెచ్చుకోవాల్సింది పోయి మంత్రిగారిని రాజుగారు వెంటనే కారాగారం పాలుచేసారట." "ఎందుకో?"

"ఎందుకేమిటి? దానివల్లనే కదా రాజుగారికి ఉన్న చిన్నిళ్లన్నీ బయటపడ్డాయి మరి."

***

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "ప్రొఫెసర్‌గారు తన సెల్‌ఫోన్‌కు ఒక్క కాల్‌కూడా రాలేదని సెక్రటరీ మీద విరుచుకుపడితే అతనేం చెప్పాడు?"

జవాబు: "మతిమరుపుతో టీవీ రిమోట్ పట్టుకుపోతే ఎలా అని"

***

## రాంగ్‌నంబర్



"హలో హైమవతేనా మాట్లాడుతోంది."

"కాదు నేనామె అన్నను.."

"సారీ బావా! రాంగ్‌నంబర్!"

***



## ఐడియా

"మనిద్దరం ఒకరినొకరు మెచ్చుకునే సంఘంగా ఏర్పడుదాం.

నీ కళ్లు ఎంతో అందమైనవి. నీ బుద్ధి పాదరసం. నాలో నీకు కనిపించే మెప్పుదల విషయం ఏమిటి?" అన్నాడు ప్రియుడు.

"ప్రశంసించే నీ అభిరుచి" అన్నదామె.

***

## SMS

### సరదా మాటల శైలి

"నువ్వు నన్ను కుక్క అన్నావా?"

"మాట్లాడవేం?"

"నువ్వు నన్ను కుక్క అన్నావా?"

"నీతోనే అడుగుతున్నది. నువ్వు నన్ను అలా కుక్క అన్నావా?"

"అనలేదు... ఇంక మొరుగుడు మానుతావా!"

SMS

## సరదా మాటల శైలి

నేను నీ నుండి
నిన్నే కోరుకున్నాను
నువ్వు నవ్వేసావు
కనీసం చెప్పచ్చుగా
ఒక్కోసారి
మనదయిన దాన్ని కూడా
ఇతరులను అడిగి
తీసుకోవాల్సివస్తుందని

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "ఎర్రసముద్రంలోకి ఒక నీలి రాయిని విసిరేస్తే ఏమవుతుంది?"
జవాబు: "ఆ రాయి తడి అవుతుంది."

## అస్థిపంజరం



ఇంటర్వ్యూలో అధికారి:- "అస్థిపంజరం అంటే ఏమిటి?"
అభ్యర్థి:- "డైటింగ్ మొదలుపెట్టి ఆపడం మరిచిపోయినవాడు"



## సాఫ్ట్‌వేర్ సినిమా పేర్లు

ప్రాజెక్ట్ దొరకని పాప
గోవాలో జావా
ప్రోగ్రాం రాసుకుందాం రా
క్లైంట్‌కి యముడు ఎంప్లాయిర్‌కి మొగుడు
ఇంట్లో దూ స్.. ఊరిలో విండోస్
ఆ ఓ! ఛాట్ కరే
హమ్ ఆప్‌కి మెమొరీసే రహతేహై
జావావాలే జాబ్ లే జాయింగే
క్లయింట్ ఏక్ నెంబరీ ప్రోగ్రామర్ దస్‌నంబరీ
పాస్‌వర్డ్ దేకే దేఖో
మిస్టర్ నెట్‌వర్క్ లాల్

## పిలుపు

"కాళ్లు లేని కుక్కని ఏమని పిలుస్తారు?"
"ఏమని పిలిచినా ఒకటే! అది రాలేదు కదా ఎలాగూ!"

## ఎలా!

"తెలియకుండా ఏడవడం ఎలా?"
"నీటి అడుగున ఈత కొడుతూ."

## SMS

### సరదా మాటల శైలి

నేను చచ్చిపోయానా

..

ఎందుకంటే ఇందాకే దేవత నుంచి మెసేజ్ వచ్చింది

..

నువ్వు మెసేజ్ పంపించావంటే నాకు అది స్వర్గమే మరి.

## హి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)
## టి

సింగారి: (SIN GARI) పాపం గారె

ఖాయిలా: ఈ విధంగా తిను

బహుతచ్చా: ఎక్కువగా తచ్చాడు

కీ బోర్డు: తాళం బల్ల

సన్మానం: SON MANAM: కొడుకు శీలం

## ప్రేమతో

"నీకు నా మీద ప్రేమ ఉంటే పెళ్లిలో కట్నం మాట ఎత్తవు కదా" అంది ఫెమినిస్టు ప్రభ సూర్యంతో.

"అసలు పెళ్లిమాటే ఎత్తను" అన్నాడు సూర్యం.

## ఎనిమిదిలో సగం

టీచర్: "ఎనిమిదిలో సగం ఎంత సుమిరా?"

సుమిర: "అడ్డంగానా, నిలువుగానా టీచర్?"

టీచర్: "అదేంటి?"

సుమిర: "అడ్డంగా అయితే సున్న. నిలువుగా అయితే మూడు."



## ఆపనే చేశా

"పెళ్లాన్ని పువ్వుల్లో పెట్టి చూసుకోవాలి తెలుసా!"

"అది చచ్చిపోయినప్పుడు నేనాపనే చేసాను లేవోయ్"

## సైలెంట్ మోడ్

"సెల్‌ఫోన్‌కూ, గర్ల్‌ఫ్రెండ్‌కు తేడా ఏమిటంటావ్?" అడిగాడు పార్వతీశం సుందర సాయిని.

"సెల్‌ఫోన్ అయితే 'సైలెంట్‌మోడ్' లో పెట్టవచ్చు. గర్ల్‌ఫ్రెండ్‌ని పెట్టలేం కదా!" అన్నాడు సాయి.

## క్లబ్ టాక్



భార్య: "మా ఆడవాళ్లం క్లబ్బులో ఉన్నంతసేపూ భర్తల్ని గురించి మాట్లాడుకుంటాం."

భర్త: "మా మగవాళ్లం క్లబ్బులో ఉన్నంతసేపూ భార్యల్ని మరిచిపోతాం."

## ప్రాక్టీస్



భార్య: "మీకు చుక్కల చొక్కా చాలా ఇష్టం కదా! ఆఫీసుకు వేసుకోవడం లేదేం"

భర్త: "నా స్టెనోకు ముగ్గుల పిచ్చే బాబూ! మార్కర్ పెన్‌తో నా చొక్కా మీద సంక్రాంతి ముగ్గులు ప్రాక్టీస్ చేస్తుందేమోనని భయం!"

## కుదరని పని

ఆఫీసర్: 'ఏమిటోయ్ సూర్యం నీ సీటు వదిలేసి పొద్దుట్నుంచీ ఎక్కడ తిరుగుతున్నావ్'

సూర్యం: 'ఆ! ఆ సీటు కూడా వెంటబెట్టుకుని తిరగడం ఎలా కుదురుతుంది సార్? అది బాగా బరువు కూడాను అందుకే వదిలేశా.'

## వంటావార్పు

"నీకేమయినా బుద్ధుందా? ఇద్దరి మనుష్యుల కోసం కేజీ బియ్యం అన్నం వండుతావా?"

కోపంగా అడిగాడు రంగాచారి.

"మిగిలిపోయిన అన్నంతో పొదుపుగా ఏం చేయవచ్చో ఆ భ్రమరాంబ నేర్పిస్తాననందండీ" సమాధానం చెప్పింది లలిత.

## SMS

### సరదా మాటల శైలి

(ప్రతి పదం తిరగేసి చదవండి)

| | |
|---|---|
| ఖముప్ర ఓ | నసిగేరతి |
| డుప్పాచెర్కట్టడా | స్ఎంఎస్ఎ |
| లంవకే | ట్ంలెటావేదిచ |
| ళ్లువాచ్ఛిపి | టరటావుంగిలిక |
| మేత్రమా | |

## వయస్సు

"నీ వయస్సెంత?" అడిగాడు బుడుగు డుంబుని.

"ఊ.. ఏడేళ్లు"

"నీకు తెలుసా? నీ వయస్సులో ఉన్నప్పుడు నాకూ ఏడేళ్ళే!"

# SMS

## సరదా మాటల శైలి

గొప్ప అలంకార సామగ్రి
సత్యం - మీ పెదవులకు
కరుణ- మీ కళ్లకు
దానం- మీ చేతులకు
చిరునవ్వు- మీ ముఖానికి
ప్రేమ- మీ హృదయానికి
ఉండేలా చూసుకోండి. అప్పుడు జీవితం ఎంతం అందంగా ఉంటుందో చూసుకోండి.

## అదా!

"క్రిందకి లాగి విడిచిన కొద్దీ మళ్లీ నిలబడిపోయేది ఏది?"
"ఛీ పాడు"
"నీ తలకాయ! అది బోరింగ్ కుళాయి హ్యాండ్ పంప్"

***

## కుదరని పని

ఓ అమ్మాయి గుడికెళ్లి భగవంతుడిని ప్రార్థించింది.
"ఓ దేవుడా ఎవరయినా తెలివైన యువకుడితో నా వివాహం జరిపించు"
విగ్రహంలోంచి ఇలా సమాధానం వచ్చింది. "ఇంటికి వెళ్లిపో అమ్మాయ్! అది అయ్యేపని కాదు. ఎందుకంటే తెలివైన వాడెవ్వడూ వివాహం అనే రొచ్చులో ఇరుక్కోడు"

## పేమెంట్

"రెండో సారి ఆపరేషన్ చెయ్యాలయ్యా? నీ పొట్టలో నా గ్లౌసెస్ ఉండి పోయ్యాయి." అన్నాడు పేషెంటుతో డాక్టరు.
"నన్ను పోనీయండి డాక్టర్! ఆ గౌజ్లెస్ కొనుక్కున్న మీ డబ్బులు నేనిచ్చేస్తాలెండి" అన్నాడు పేషెంట్ డాక్టరుతో.

***

## మార్పు

"గ్రీన్ లైట్‌తో రెడ్‌లైట్ ఏమంటోంది పోలీసు?"
"అలా చూడకు. నేను మారుతున్నాను అంది" అన్నాడు పోలీసు.

***

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: పొడిగా ఉన్న కొద్దీ తడితడి చేయగలదేమిటి?
జవాబు: తువ్వాలు



## గొప్ప

డుంబు: "చీమ గొప్పదా? ఏనుగు గొప్పదా? చెప్పు."
బుడుగు: "చీమే గొప్పది."
డుంబు: "అదెలా?"
బుడుగు: "చీమ కుట్టగలదు, ఏనుగు కుట్టలేదు."

## ప్రశ్న ♦ జవాబు?

ప్రశ్న: చక్రాలు లేకపోయినా ఎప్పుడూ తిరుగుతూండేది ఏమిటి?
జవాబు: కాలం

## తలనొప్పి



"ఆ ట్రాఫిక్‌లో వాహనం నడుపుకొచ్చేసరికి తెగ తలనొప్పి వచ్చింది" అంటూ నుదుటికి అమృతాంజనం రాసుకున్నా "ఈ తలనొప్పి తగ్గి చావట్లేదేమిటి?" అన్నాడు భర్త.
"తగ్గుతుంది. ఎటొచ్చి మీరు ఆ హెల్మెట్‌ని తీసి రాసుకోండి! ఫలితం ఉంటుంది" అంది కూల్‌గా భార్య.

## SMS

### సరదా మాటల శైలి

నీకు మైళ్ల కొద్దీ దూరంలో ఉన్నా
నిన్ను మూడువిధాలుగా
ప్రతిక్షణం చూస్తూనే ఉన్నా
కార్టూన్ నెట్‌వర్క్
యానిమల్ ప్లానెట్
నేషనల్ జియోగ్రఫీ

మూడింటికీ థ్యాంక్స్ చెప్పుకో!

## సమానత్వం

"టీవీ ఛానెల్స్ మనుషుల్లోని సమానత్వాన్ని చాటుతున్నాయా?, అదెలా?" అడిగాడు రవి– ప్రకాష్ ని.
"చదువుకున్నవాడయినా, లేని వాడయినా ఎవరయినా సరే బుర్ర పెట్టకుండా, కళ్లప్పగిస్తే చాలు. టీవీ చూసేయచ్చు. అదే సమానత్వం అంటే!" అన్నాడు ప్రకాష్.



## మతి మరుపు

"మతిమరుపు తగ్గటానికి మందులు రాసిచ్చాను కదయ్యా ఇప్పుడే! మళ్లీ వచ్చావేంటి?" అడిగాడు డాక్టరు.

"ఔను కదా!...ఆc .. మీరు రాసిన ఆ మందుచీటి ఇక్కడే ఎక్కడో మర్చిపోయానండీ తీసుకెళ్దామని వచ్చా కాంపౌండర్ గారూ" అన్నాడా పేషెంట్.



## నమ్మకం

పార్క్‌లో ప్రియుడు ప్రేయసితో అన్నాడు–
"నా మీద నమ్మకం లేదా ప్రియా? అలా దూరంగా కూర్చున్నావ్."
ప్రేయసి: నమ్మకం లేక కాదు నా దగ్గర పల్లీలు అయిపోగానే నీ దగ్గరకువస్తాలే! అప్పుడు నీ పొట్లంలోవి తింటా."

## SMS

### సరదా మాటల శైలి

ఎక్కడున్నావ్?...
నిన్నరాత్రి నువ్వు లేకుండా పడుకున్నా
ఒకటే చలి.. నీ వెచ్చదనం దూరమైందని తెగ తలుచుకున్నా!!
నా శరీరాన్ని తాకే నీ మెత్తనిస్పర్శ లేకపోయింది.!!!
నిన్న రాత్రి ఎక్కడున్నావ్?...
ఓ...నా దుప్పటీ!!



## టార్చిలైటు

"బయటికి వెళ్లగానే మొదట ఈసారి టార్చిలైటు కొనాలి." తోటి ఖైదీతో విడుదలవుతున్న ఖైదీ అన్నాడు.

"ఏం ఎందుకు?"అడిగాడు తోటి ఖైది.

"మొదటిసారి దొంగతనానికి వెళ్లినప్పుడు లైట్ స్విచ్ అనుకుని చీకట్లో టీవీ స్విచ్ ఆన్‌చేసే కదా పట్టుబడిపోయా" అన్నాడా విడుదలవుతున్న ఖైదీ.

## SMS

### సరదా మాటల శైలి

నేను నీకు ఎస్సెమ్మెస్ ఇవ్వకుండా ఉండలేనని ఎందుకనుకుంటున్నావ్
నేను నిన్ను పట్టించుకుంటాననా!
నేను నిన్ను మిస్సవుతాననా!
నేను నిన్ను ప్రేమిస్తున్నాననా!
నువ్వు నాకు కావాలనా!
అదేం కాదు.. ఎందుకంటే కాల క్షేపానికి నాకు పనీపాటా లేని ఒకరు కావాలి కదా!



## అందుకేగా

అత్తారింటికి తొలిసారి కూతురిని పంపుతూ తల్లి మంచీ చెడూ, మసలుకోవాల్సిన పద్ధతులు చెబుతూ –

“చూడమ్మా! ఎప్పుడయినా సరే ముందు మీ ఆయన భోజనం చేసిన తరువాతే నువ్వు తిను. ముందే తినేయకు.” అంది

“ఓహో! అందులో ఏమయినా విషం అదీ కలిస్తే మనకు ముందే తెలిసిపోతుంది. అందుకే కదా మమ్మీ అలా తినాలి” అంది నవీన యువతి.

***

## ధర్మయుద్ధం

“ఇదో ధర్మయుద్ధం. సైనిక దళాధిపతి చెప్పినప్పుడే అనుకున్నా” మంత్రి అన్నారు.

“ఏమైంది?” అడిగాడు పక్కనున్న ఆయన.

“ఆ సైనికులకు నాలుగు నెలల నుంచీ జీతాలే ఇవ్వడం లేదట” అన్నారు మంత్రిగారు.

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: “నీకు ముద్దుపేరు ఎందుకు లేదు?”

జవాబు: “నా పేరే ‘ముద్దు’ అని పెట్టారు కాబట్టి.”

## వివాహం

“మేం పెళ్లి ఈ– మేల్‌తో కూడా చేసుకుంటాం” అన్నాడు అమెరికన్.



“చిత్రంగా ఉందే! మేం ఫిమేల్ తోనే చేసుకుంటాం” అన్నాడు సర్దార్జీ.

***



## అర లక్షాధికారి

"మీరు రాసిన 'లక్షాధికారి కావడం ఎలా' పుస్తకం ఇవ్వరూ" అడిగాడు పాఠకుడు వీరేంద్రను. రచయిత ఇచ్చాడు.
"అయ్యో! ఈ పుస్తకంలో సగం పేజీలు లేనేలేవండీ! చింపేసి ఉన్నాయి" అన్నాడా పాఠకుడు.
"ఏం యాభైవేలు మీకు సరిపోవా?" అడిగాడు రచయిత.

***

## SMS

### సరదా మాటల శైలి

పిల్లలకు స్నేహితుల ఇళ్లకు వెళ్ళడమే ఇష్టమూ అలవాటూను. మీ పిల్లలతో స్నేహితులుగా ఉండండి.
మీ వృద్ధాప్యంలో మీ ఇంటికి వాళ్లొస్తారు.

## కారణం

వెంగళప్పను ఓ ఫ్రెండు అడిగాడు –"నువ్వు నా దగ్గరకు వచ్చినప్పుడు ఎప్పుడూ పర్సు తెరిచి పట్టుకుంటావేం?"
"నీ అంత చిల్లర మనిషి మరొకడు లేడని నాకు వెర్రిపప్ప చెప్పాడు కదా" అన్నాడు అతగాడు.

***

## జతలు

"జతలు ఎక్కడ తయారవుతాయి" అడిగాడు సన్యాసి సుందరాన్ని.
"ఇంకెక్కడ స్వర్గంలోనే" అన్నాడు సుందరం.
"అరెరే" అని నాలుక కరుచుకున్నాడు సన్యాసి
"ఏం" అడిగాడు సుందరం.
"నేను మా టైలర్‌కి ఇచ్చివచ్చానే" అన్నాడు సన్యాసి.

## కలర్

వెంగళప్ప కలర్ టీవి కొన్నాడు,
ఇంటికి తేగానే దానిని నీళ్లల్లో ముంచాడు.
"అదేంపనోయ్" అని అడిగితే
"కలర్ ఉంటుందో పోతుందో చూద్దామని!" అన్నాడు.

***

## బిచ్చగాడు

ఒక బిచ్చగాడు మరొకడితో:
నువ్వురోజూ రాత్రి ఆ
సరోజగారింటికే వెడతావెందుకు
రోజూ ఆవిడ నీకు ముద్దేస్తుందా?
మరొకడు: బోలెడు వేస్తుంది
అందుకే వెడతా.

***

## SMS

### సరదా మాటల శైలి

'ఇన్‌బాక్స్'కు 'చిరునవ్వు'/ కన్నీటికి 'ఔట్ బాక్స్' / కోపానికి 'హోల్డ్' / ఆత్మీయతకు 'సెంట్' /సహాయానికి 'ఓకే'/ హృదయానికి 'వైబ్రేట్' / ఉండగా జీవితపు 'రింగ్ టోన్' ఎంతో హాయిగా మనుగడలో 'మొబైల్' అవుతుందో చూసుకోండి.

## విరాళం

"ఓల్డేజ్‌హోమ్‌కు విరాళంగా
ఏమిచ్చావ్?"
"ఏజ్‌ఓల్డ్ పేరెంట్స్‌ని"

## ఏది ముందు ?

"కోడి ముందా? గుడ్డు
ముందా? అన్న ప్రశ్నకు
నాకు సమాధానం
దొరికిందోచ్" అని
గెంతాడు వెంగళప్ప.
"ఏది ముందు? ఏది
ముందు?" కుతూహలంగా
అడిగారు మిత్రులు.
"మనం హోటల్‌కు
వెళ్లినప్పుడు ఏది ముందు
ఆర్డర్ ఇస్తే అదే" అన్నాడు
వెంగళప్ప.



## ప్రియా

నీ జీవితం గాలిలో దీపం
అనుకుంటున్నప్పుడు
నా చేతులు నీ చుట్టూ పెడతా!
మంటసెగ నా చేతులకు.
కాంతి మాత్రం నీకు.

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "నీ కార్లో స్పీడోమీటరే నీకు
చాలా ఇష్టమా! ఎందుకు?"
జవాబు: "నేను నూటముప్పైకిలోమీటర్ల
వేగంతో రోడ్డుమీద ఎలాగూ డ్రైవ్
చేయలేకపోయినా వెడుతున్నట్టుగా
కనీసం అది చూపిస్తోందిలే.

# SMS

## సరదా మాటల శైలి

నీ నవ్వుకు
జనం పడి చస్తారట కదా డియర్!
అలానే నవ్వుతూండు-
జనాభా సమస్య తగ్గించిన పుణ్యం
నీకు దక్కుతుంది.



## తేడా

బుడుగు: "ఒరే దుంబూ నీకు మామిడి కాయకు, లెంపకాయకు తేడా తెలుసా?"

దుంబు: "తెలీదే"

బుడుగు: "అయితే రెండూ నాతో తిందువు గానీ రా!తేడా తెలుస్తుంది."

***

## కాకతాళీయం



మాస్టారు: 'కాకతాళీయానికి ఉదాహరణ చెప్పరా?'
విద్యార్థి: 'మా అమ్మకు నాన్నకు ఒకే రోజు, ఒకే సమయంలో పెళ్లి కావడం సార్!'

***

## మార్గం

"దుఃఖంలో మునిగిపోకుండా ఉండాలంటే ఎలా?"
"ఏముంది? ఈతకొట్టడమే!"

## తీవ్రవాది

"తీవ్రవాది గురించి నీకేం భయం లేదా?" అడిగాడు ప్రసాద్.
"పెళ్లాడి రెండేళ్లయింది తనని. నాకేం భయం" అన్నాడు రామం.

***

## వర్తమానం

లెక్చరర్: ఓ ఇరవై ఏళ్ల క్రితం లేనిదీ, ఇప్పుడు ఉన్నదీ అయిన ఒక అందమైనదేమిటో చెప్పు పద్మా"

పద్మ: (సిగ్గుపడుతూ) నేనే

# అమ్మాయి - అబ్బాయి

ప్రతి ఆడపిల్లా తన అవసరాలన్నీ తీర్చగల ఒక అబ్బాయి కావాలనుకుంటుంది. కానీ అబ్బాయి తన ఒక్క అవసరం తీర్చగల అమ్మాయిలంతా కావాలనుకుంటాడు.

SMS

సరదా మాటల శైలి

తారలను అందుకోవడం ఆదర్శంగా పెట్టుకోండి మంచిదే. కానీ ముందు వాళ్ల బాడీ గార్డులను మంచి చేసుకోవాలి మరి!

## థ్యాంక్స్

వెంగళప్ప గాడిద తప్పిపోయింది. వెంగళప్ప భగవంతుణ్ణి ప్రార్థించి కృతజ్ఞతలు ప్రకటించాడు.

“అదేమిటి గాడిద తప్పిపోతే భగవంతుడికి కృతజ్ఞతలు చెబుతున్నావు” అడిగాడు వెర్రి నాగన్న.

“నేను భగవంతుడికి కృతజ్ఞతలు ఎందుకు చెబుతున్నానంటే అప్పుడు నేను నా గాడిద ఎక్కి ప్రయాణించడం లేదు. లేకపోతే నేను కూడా తప్పిపోయే వాడిని కదా” అన్నాడు వెంగళప్ప.

***

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: ఆ మోటరిస్టు ప్యాంట్ ఎప్పుడూ జారిపోతూంటుంది ఎందుకు?

జవాబు: టోపీ ఎగిరిపోకుండా ‘బెల్ట్’ అక్కడ పెట్టుకుంటాడు కాబట్టి.

## లోపలి రక్తం

ఓ సంపన్నుడైన సర్దార్జీకి రక్తం కావలసివచ్చింది. ఓ పిసినారి గుప్తా రక్తం ఇచ్చాడు. సర్దార్జీ అతనికి అయిదువేల రూపాయలిచ్చాడు. మరోమారు అదే సర్దార్జీకి మళ్లీ రక్తం కావాల్సి వచ్చింది. ఎంతో సంతోషంగా పిసినారి రక్తం దానం చేశాడు. కానీ ఈసారి సర్దార్జీ ఓ ఐదు రూపాయల నోటును పెట్టాడు. కారణం ఏమిటని అడిగితే “నాలో పిసినారి రక్తం ఉంది మరి” అన్నాడు సర్దార్జీ.

***

# పరీక్ష



మాయావతి, లాలూ ప్రసాద్ ఓ హాస్పటల్‌కు వెళ్లారు–
మాయావతి గట్టిగా ఏడుస్తోంది.
"ఏమైంది" అడిగాడు లల్లూ.
"నేను రక్తపరీక్షకు వస్తే డాక్టర్ నా వేలు కోసేసాడు"
అని బావురుమంది మాయ.
అది విని లల్లూ ఇంకా గట్టిగా ఏడవసాగాడు–
"ఎందుకు" అడిగింది మాయ.
"నేను మూత్ర పరీక్షకు వచ్చాను" అన్నాడు లాలూ.

# కాంతం

"కాంతానికీ అయస్కాంతానికీ తేడా
ఏమిటి? అడిగాడు భమిడిపాటి
మునిమాణిక్యాన్ని.
"అయస్కాంతానికి పాజిటివ్ సైడ్
ఉంటుంది."
అన్నాడు మునిమాణిక్యం గుంభనంగా.



# ఏదయినా

"అయిపోయింది కదా" అని ఏడవకు.
"అయిపోయింది కదా" అనిసంతోషించు.

## SMS

### సరదా మాటల శైలి

ఎస్సెమ్మెస్‌కు 'బదులు'
పావురాయి.
కంగారుపడకు–
మొత్తం రాయి.
ఎస్సెమ్మెస్ పంపవచ్చు.



# ధీమా

ప్రపంచానికి నువ్వు ఒక వ్యక్తివే కావచ్చు
కానీ నువ్వే ఒక వ్యక్తికి
మొత్తం ప్రపంచానివి.

***

# దృష్టి

భార్య అద్దంలో చూసుకుంటూ
"నేను లావెక్కాను. ముసలిదానిలా
కనబడుతున్నా. ముడతలు పడ్డాయి
మొహంలో. ఏమీ బాగాలేను.
అయినా మీరు నన్ను ప్రేమగా
ప్రశంసిస్తారా?" అని అడిగింది.
"నీ కంటి చూపు ఎంతో అద్భుతం
డార్లింగ్" అన్నాడు భర్త.

***

# ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: శర్మగారికి కంప్యూటర్ అంటే
పడదని నీకెలా తెలుసు?
జవాబు: మౌస్‌ప్యాడ్ మీద ఎలకల
మందు పెట్టారుగా!

# ఏమొస్తోంది

"టీవీమీద ఏంవస్తోందండీ" లోపలవంటింట్లోంచి అడిగింది కుతూహలంగా భార్య.
"దుమ్ము" అన్నాడు పేపర్ చదువుకుంటున్న భర్త కూల్‌గా.

***

# నేల వైపు

నదిలో పడవ మునిగిపోతోంది-
"ఇక్కడ నుంచి నేల ఎంత దూరం" అడిగాడు వెంగళప్ప.
"ఒక్క కిలోమీటర్" అన్నాడు పడవవాడు.
వెంగళప్ప నదిలో దూకేసి "ఏ వైపుగా ఉంది నేల" అన్నాడు-
"అడుక్కి" సమాధానం ఇచ్చాడు పడవవాడు.

# ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: రాబందులు ఎందుకు మంచివి?
జవాబు: బంధువుల్లా వాళ్లలో వాటిని అవి పీక్కుతినవు కనుక!

# బిల్డింగ్

కొత్తగా కట్టిన ఓ మేడని చూపించి "అదేంటి" అని అడిగాడు జెన్నీ-సాయిని .
'బిల్డింగ్' అన్నాడు సాయి.
"ఆల్‌రెడీ బిల్ట్ అయిన దానిని 'బిల్డింగ్' అంటావేమిటి?" కోప్పడ్డాడు జెన్నీ.

# ఆదా

"హనిమూన్‌కు నేనొక్కడినే వెళ్లి సగం డబ్బు అదా చేశా తెలుసా?" అన్నాడా వెంగళప్ప గర్వంగా.
"అదేం గొప్ప ! నేను మొత్తం ఆదా చేశా. మా ఆవిడని ఓ ఫ్రెండ్‌తో హనీమూన్ పంపించా" అన్నాడు వెర్రిపప్ప.

***

# SMS

## సరదా మాటల శైలి

ముఖాన్ని కాంతివంతం చేసే సాధనం-
బుద్ధిని చల్లగా ఉంచే సాధనం-
హృదయాన్ని వెచ్చగా చేసే సాధనం-
"నవ్వు"
అంచేత ఎప్పుడూ నవ్వుతూ ఉండు-
నువ్వు.

## ప్రిస్క్రిప్షన్

ఓ మనిషి మెడికల్ షాపుకు వెళ్లి
“విషం కావాలి” అని అడిగాడు.
“సారీ!విషం అమ్మడం కుదరదండీ”
అన్నాడు షాపువాడు.
ఆ మనిషి పర్స్ తీస్తే అందులో
వాళ్లావిడ ఫోటో కనబడింది.
“ప్రిస్క్రిప్షన్ ఉందా! అయితే సరే
లెండి” అన్నాడు షాపువాడు.

## దండ

“పెళ్లిలో దండలు
మార్పిస్తారెందుకంటారు”
అడిగింది భార్య.
“పరస్పరం ‘నా వల్ల ఇంక నీ
చావు నువ్వు ఛస్తావని’
గుర్తుచేయడానికి
అయ్యుంటుంది.” అన్నాడు
తాపీగా భర్త.



## *అందుకే

దేవుడు: నేను అంతటా
ఉండలేకనే లోకంలో అమ్మను
సృష్టించాను.

దయ్యం: నేనూ అంతే! అంతటా
ఉండలేకనే
అత్తగారిని సృష్టించాను.

***

## SMS

### సరదా మాటల శైలి

ప్రతి మగాడి విజయం వెనుకా
ఒక స్త్రీ ఉంటుంది....
ఆ విజయానందాన్ని
అతన్ని సంతృప్తిగా
అనుభవించనీయకుండా.



## ఇప్పుడెలా

“ఇంక మనం పెళ్లి చేసుకోవాలి
మోహన్” అంది లత తన
బాయ్‌ఫ్రెండ్‌తో పదేళ్లు తిరిగి.

“అది సరే! ఇప్పుడు మనల్ని ఎవరు
చేసుకుంటారు?” అడిగాడు మోహన్.

## మార్పు

“యోగా వల్ల మీ ఆయన త్రాగుడులో
మార్పు ఏమైనా వచ్చిందా” అడిగింది
యోగా టీచర్ నిర్మలను.
“చాలా ఆశ్చర్యకరమైన మార్పు
వచ్చింది. ఇప్పుడాయన శీర్షాసనంలో
ఉండి మొత్తం బాటిల్
లాగించేస్తున్నారు.” అంది నిర్మల

***

# దయ్యం

"నిన్ను చూసినప్పటినుంచి మా అన్నయ్య నిన్ను అస్సలు మరిచిపోలేక పోతున్నట్టున్నాడే! రాత్రి కలల్లో కూడా నువ్వే వస్తున్నట్టున్నావు, గట్టిగా ఒకటే పలవరింతలనుకో" అంది ప్రమీల సరోజతో.
సరోజ ఆత్రంగా "అవునా! ఏమని పలవరిస్తున్నాడు?" అని అడిగింది సరోజ.
"దెయ్యం! దెయ్యం! .. అని " తాపీగా అంది ప్రమీల.

**SMS**

**సరదా మాటల శైలి**

చెట్లకు గులాబీ నువ్వు
మొహాలకు చిరునవ్వు నువ్వు
కొండలకు జలపాతం నువ్వు
అందమైన అమ్మాయిలందరికీ
....
అన్నయ్యవు నువ్వు.

# ఇష్టం తనకే

"కష్టపడి పనిచేయడం ఎవరికీ ఇష్టం ఉండదు."

"అలా అనకు "

"ఏం?"

"దానికోసం డబ్బు చెల్లించేవాడి సంగతి ఏమిటి?"

***

# ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: తప్పు చేస్తున్నారని తెలిసీ ఇతరులను మనం అభినందించి శుభాకాంక్షలు ఎప్పుడు చెబుతాం?
జవాబు: వారి వివాహవేళ.

# చివరిది



"మనోహర్ సిగరెట్టు త్రాగుతాడని తెలిసీ, అతని మీద అంత దయగా ఉంటావేమిటి? నీకు పొగ త్రాగేవాడంటే నచ్చదుగా" అంది శారద నళినితో.
"అవునే పాపం! అతను సిగరెట్టు అంటించి నప్పుడల్లా ఇదే ఆఖరి సిగరెట్టు అవ్వచ్చు కదా! అని జాలివేస్తుంటుంది." అంది నళిని.

## SMS

### సరదా మాటల శైలి

కల దేనినైనా సాధ్యం చేస్తుంది
ఆశ ఎంతపనయినా చేయిస్తుంది
ప్రేమ దేనినయినా అందమొనరిస్తుంది
వీటిన్నింటినీ  నవ్వుతూ సాధించవచ్చు.
– అంచేత ముందు శుభ్రంగా పళ్లు తోముకో!

## భయం

"అమ్మా! నాన్న గారికి రోడ్డు దాటడం ఎంత భయమో తెలుసా?" అన్నాడు ఇంటికి చేరిన మూడేళ్ల కుర్రాడు.
"ఏం ఎందుకునాన్నా?" అడిగింది తల్లి.
"మేం రోడ్డు దాటుతుంటే నా చెయ్యి పట్టుకుని 'మధ్యలో వదిలేయకురా' అన్నారు" అన్నాడు కుర్రాడు.

## పెద్దరికం

"నాన్నా! అమ్మకు చెప్పకుండా బయటకు వెళ్లేంతట పెద్దవాడిని నేనెప్పుడవుతాను" అడిగాడు అయిదేళ్ల చింటూ తండ్రితో.
"నేనే ఇంకా అంత పెద్దవాడిని కాలేదురా" అన్నాడు తండ్రి గంభీరంగా.

## పాపం దొంగ

"ఏమండీ! వంటింట్లో దొంగపడి నేను చేసిన గారెలు తినేస్తున్నాడండీ" అంది వెంగళప్పతో భార్య.
"అయితే పోలీసులను ఎందుకే పాపం పిలవడం?  అంబులెన్స్‌కు కబురెడదాం" అన్నాడు వెంగళప్ప.

## సెంటెన్స్

"ఓ కాంపౌండ్‌సెంటెన్స్ చెప్పు" అని ఇంటర్వ్యూలో అడిగితే – వెంగళప్ప "నోటీసులు అంటించరాదు" అని చెప్పాడు.
"అదేమిటి" – అని అడిగితే "కాంపౌండు మీద అలాంటివేగా ఉండేవి" అన్నాడట.

# జాగ్రత్త



"అదేంటండీ? డాక్టర్ గారు వేసుకోమన్న ఆ పెద్ద మాత్రను అలా సైడ్స్ చాకుతో కోసేసి వేసుకుంటున్నారు?" అడిగింది భార్య.

"సైడ్ ఎఫెక్ట్స్ ఏవీ రాకుండా ఉంటాయని" బదులిచ్చాడు ఆ భర్త.

# సమానత్వం



మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, అంబేద్కర్ వీరందరిలోనూ సమానంగా నువ్వు గుర్తించింది ఏమిటో చెప్పరా రక్షిత్" అడిగింది టీచర్.

"అందరూ ప్రభుత్వ సెలవుదినాల్లోనే జన్మించారు టీచర్" అన్నాడు రక్షిత్

## SMS

### సరదా మాటల శైలి

నేను ఎలాంటి ఎస్సెమ్మెస్ నంటే
వెర్రోడు చదువుతాడు
మూర్ఖుడు ఫార్వర్డ్ చేస్తాడు
పిచ్చోడు సేవ్ చేస్తాడు
అడ్డగాడిద డిలీట్ చేస్తాడు
ఇంతకీ నువ్వేం చేస్తున్నావ్?

# నో ప్రాబ్లం

"అంతలా తాగద్దని చెప్పానా! నువ్వు ఊపిరి తీస్తుంటే చాలా దుర్వాసన వేస్తోంది. ఆ వాసనకు నిన్ను స్వర్గానికి కూడా రానీయరు తెలుసా" అన్నాడు బుచ్చిరాజు దేవదాసుతో.



"మరేం కంగారుపడకు. నేను ఊపిరి ఇక్కడ వదిలేసి స్వర్గానికెడతా" అన్నాడు దేవదాసు.

## SMS

### సరదా మాటల శైలి

తెలివైన వాడు సమస్యలను
పరిష్కరిస్తాడు
మేధావి సమస్యలను నిరోధిస్తాడు
మొగుడు మాత్రమే
సమస్యలను సృష్టిస్తాడు

## సర్‌ప్రైజ్

"అమ్మా! నాకు ఓ చిన్న చెల్లాయి కావాలి"
అన్నాడు డుంబు వాళ్ల అమ్మతో.
"మీ నాన్న విదేశాల్లో ఉన్నారు కదా! వచ్చాక ఆలోచిద్దాం"
అంది అమ్మ.
"నాన్న వచ్చేసరికి ఆశ్చర్యంతో అవాక్కయ్యేలా చెయ్యచ్చు కదా" అన్నాడు డుంబు.



## ఇద్దరమ్మాయిలు

ఒకే అమ్మాయిని ఇద్దరు అబ్బాయిలు ప్రేమిస్తే .. సమస్య
ఒకే అబ్బాయి ఇద్దరమ్మాయిలను ప్రేమిస్తే .. సమర్థత

## పర్లేదు

ఒక అమ్మాయి బరువు తూచుకుంటోంది : 58 కేజీలు
చెప్పులు విప్పేసింది: 56 కేజీలు
దుపట్టా తీసేసింది: 52 కేజీలు
ఇంతలో కాయిన్స్ అయిపోయాయి..
వెనకాల క్యూలో ఆమె వెనకే ఉన్న అబ్బాయి "నువ్వు కంటిన్యూ చెయ్యి. నా దగ్గర నాణేలున్నాయి!" అన్నాడు.

## డెలివర్

వెంగళప్ప కడుపుతో ఉన్న తన భార్యకు ఎస్మెస్ ఇచ్చాడు.

కాసేపటికి 'డెలివర్డ్' అని కనబడేసరికి ఆనందంతో గెంతులేశాడు.

## ఆనందం

కొత్తగా పెళ్లయిన లత బి.ఇడి పరీక్షలో ఫస్ట్‌క్లాస్‌లో పాసయింది
వాళ్ల నాన్నగారికి లత భర్త "బెడ్(BED) లో పాసయ్యింది" అని టెలిగ్రాం కొట్టాడు.

## టోటల్‌గా

"స్వర్గంలోని స్త్రీని ఏమంటారు?"
"ఓ దేవత"
"అదే ఓ స్త్రీల గుంపును"
"దేవతా సమూహం"
"మొత్తం స్వర్గంలోని స్త్రీలను...?"
"భూలోకపు శాంతి దేవతలు"

***

## పెట్టుబడి

కామర్స్ ప్రొఫెసర్ స్టూడెంటును
అడిగాడు
"ఏదయినా పని మొదలెట్టడానికి
గొప్ప పెట్టుబడి ఎక్కడ
పొందగలం?"
"మామగారి నుండి" స్టూడెంట్
సమాధానం.

***

## జీవిత సత్యం

ఒకరిని ప్రేమించి మరొకరిని వివాహమాడతాం.
వివాహమాడిన వ్యక్తి జీవితభాగస్వామి కాగా-
ప్రేమించిన వ్యక్తి ఈ మెయిల్ ఐ.డి. ప్యాస్‌వర్డ్‌గా పరిణమించడం జరుగుతుంది.

***

**SMS**

**సరదా మాటల శైలి**

రాత్రి నిన్ను ముద్దు పెట్టి
చిన్నగా కొరకనా
సమాధానం ఇవ్వు ..
ఇట్లు ప్రేమతో... దోమ

## ఉపాయం

"డాక్టరు గారూ! నాకు
తిన్న వెంటనే
నిద్రవచ్చేస్తోందండీ ఏం
చేయమంటారు?"

"ఓ పనిచేయండి.
నిద్రపోయి లేచాకే
తింటూండండి."

## ఆలస్యం

"సినిమా షూటింగ్‌కు మీరు మరీ ఆలస్యంగా వచ్చార్ సార్" హీరోతో అన్నాడు నిర్మాత

"అలాగా!?" అన్నాడు హీరో.

"అవునుమరి. సినిమా విడుదలైపోయింది కదా!"

## SMS

### సరదా మాటల శైలి

"డ్రెస్ బాగుంది"
"థ్యాంకూ"
"లిప్‌స్టిక్ కూడా బాగుంది"
"థ్యాంకూ"
"మేకప్ బాగా చేసుకున్నావ్
"థ్యాంకూ బ్రదర్"
"అయినా ఛండాలంగా
కనిపిస్తున్నావ్..."

## హి/టి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)

ముఖారి: శత్రువు ముఖం
కాంభోజి: నిశ్శబ్దంగా భోంచేసేది
మాల్‌కౌన్స్: సరుకు ఎవరిది?
శంకరాభరణం: భరణం ఇచ్చే దగ్గర వచ్చిన అనుమానం
మేఘమల్హార్: మేఘముల ఓటమి
బిలహరి: కన్నంలో విష్ణువు

## తెలిసిందిలే...

"మన ప్రేమ వ్యవహారం మీ మామయ్యకు తెలిసిపోయిందని ఇద్దైపోతున్నావ్. ఆయనకు తెలిస్తే ఏంటట?" రఘుశ్రీని అడిగింది లత.

"ఆయన కూతుర్నే కదా నేను పెళ్లాడింది!"

## ఆఫీసు

"నీకు మైక్రోసాఫ్ట్ ఆఫీసు తెలుసా?" ఇంటర్వ్యూలో అడిగారు వెంగళప్పను

"తెలీదు. కానీ మీరు అడ్రసు ఇవ్వండి. ఈజీగా కనుక్కుంటాను." అన్నాడు వెంగళప్ప.

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "మా నాన్నగారు పెద్ద పండితుడని నీకెలా తెలుసు?"

జవాబు: "నువ్వు 'శుంఠ'వు కాబట్టి"

## అమ్మకే తెలుస్తుంది

"నాన్న !హిమాలయాలు ఎక్కడున్నాయి" అడిగాడు కొడుకు తండ్రిని.

"మీ అమ్మనడుగు బాబూ! ఎక్కడివక్కడ ఉంచకుండా అన్నీ మీ అమ్మే సర్దుతూంటుంది కదా" తండ్రి సమాధానం.

## వయస్సు

"నాకు ముప్ఫైఅయిదేళ్లన్నట్లుగా అనిపించదు కదండీ"

అంది గారంగా రాణి భర్తతో.

"పదేళ్ల క్రితమైతే అలా అనిపించేది సుమా. ఇప్పుడు 35 అనుకోరెవరూ" అన్నాడు భర్త.

## తీయనిది

"సృష్టిలో తీయనిది స్నేహమేనోయి అన్న మాట బాపురమణల విషయంలో వర్తించదు" అన్నాడు శ్రీరమణ

"ఏం ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు వరప్రసాద్

"స్నేహం" సినిమా వాళ్లిద్దరూ తీసారుగా నవ్వాడు శ్రీరమణ

## నడక

"నిన్ను వారంరోజుల్లో చకచకా నడిచేలా చేస్తానని మీ డాక్టరు అన్నాడన్నావ్, ఏమయింది?" అడిగాడు చంద్ర కిశోర్‌ను.

"డాక్టరు బిల్లు చెల్లించడానికి కారు అమ్మేసానుగా! ఆ పనే జరుగుతోంది" అన్నాడు కిశోర్‌ను.

### SMS

### సరదా మాటల శైలి

| | |
|---|---|
| భార్య: | ఇన్‌కమింగ్ కాల్ |
| ప్రియురాలు: | ఔట్ గోయింగ్ కాల్ |
| ఆంటీ: | టోల్ ఫ్రీ కాల్ |
| కాల్‌గర్ల్: | రోమింగ్ కాల్ |
| పక్కింటమ్మాయి: | మిస్స్‌డ్‌కాల్ |

## SMS

### సరదా మాటల శైలి

నా సెల్‌ఫోన్ ఇన్‌బాక్స్‌లో బోలెడు
జోకులున్నాయి
అవన్నీ పంపలేను
చాలా సమయం తీసుకుంటుంది.
అందుకని కేవలం
ఒక్కజోకు పంపుతున్నా–
నువ్వు చాలా అందంగా ఉంటావు.

### సలహా

నువ్వు చీకటిలో
ఉన్నప్పుడు
దేవుడిని ప్రార్థించు.
చీకటి తొలగించమని
వేడుకో!
దేవుడిని వేడుకున్నాక
కూడా చీకటి
తొలగలేదనుకో–
తప్పదు నీ ఎలక్ట్రిసిటీ
బిల్లు చెల్లించు.

### ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "సెక్రటరికి, పర్సనల్ సెక్రటరికీ మధ్య తేడా ఏమిటి?"
జవాబు: "సెక్రటరీ గుడ్ మార్నింగ్ సార్ అంటుంది. పర్సనల్ సెక్రటరీ మార్నింగ్ అయ్యిందిసార్" అంటుంది.


### హి/టి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)

అలవాటు: కెరటం పడే తీరు
ప్లీడర్ : ప్రార్థించేటందుకు భయం
అభిసారిక : ఇప్పుడే ఒక సారీ చెప్పింది
రీడర్: తిరిగి భయం
మంధర: మనస్సును ధరించినది
విప్రలబ్ధ: బ్రాహ్మణుడిని పొందింది

### సైక్లోన్

ఇంటర్వ్యూలో వెంగళప్పను ఆఫీసర్
అడిగాడు – "సైక్లోను అంటే
ఏమిటి?"
"సైకిల్ కొనడానికి సంబంధించిన
లోన్" అన్నాడు వెంగళప్ప
తడుముకోకుండా.

'అయ్యయ్యో! ఈ పుస్తకం అంతా తిరగలా అచ్చువేశారు' *



ఈ ఫొటోలో కనబడుతున్నదే 'సుధామ'. ఆకాశవాణిలో ముప్పై ఏళ్ల ఉద్యోగం వెలగబెట్టి కార్యక్రమ నిర్వహణాధికారిగా 2008లో స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసేసారు.

కార్టూనిస్టుగా, కథకునిగా, రచయితగా, ప్రముఖ కవిగా, సమీక్షకునిగా, కాలమిస్టుగా, పదబంధ ప్రహేళికల నిర్మాతగా, వక్తగా ఇలా చాలారకాలుగా తెలుగు సాహిత్య ప్రపంచానికి పరిచితులే అని విశ్వాసం.

'మేం', 'అగ్నిసుధ', 'చిత్రగ్రంథి', 'కవికాలమ్' అనే కవితా సంకలనాలు, 'మనసుపావనగంగ' అనే పాటల పుస్తకం, 'సం.సా.రాలు' (సంస్కృతి - సాహిత్యం - రాజకీయాలు) కాలమ్ సుధామ ముద్రిత గ్రంథాలు.

2004లో తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కారం పొందారు. పలు సంస్థల పురస్కారాలు, సన్మానాలూ అందుకున్నారు. ఆ లిస్టు కొంచెం పొడుగు. కావలిస్తే ఆయన్నే అడుగు.

'జాలీట్రాలీ', 'పూతరేకులు' జోక్స్ కాలమ్స్ ఆంధ్రభూమి ఆదివారం అనుబంధంలో వచ్చాయి. ఆ పూతరేకుల్లోంచి కొన్ని ఇవి 'మచ్చుకి'.

నోచుకుంటాయని ఆశిస్తున్నాం మీ 'మెచ్చుకి'.

ఆయన్నోసారి సంప్రదించాలంటే

సెల్ నెంబరు : 9849297958

ఈమెయిల్: sudhama60@yahoo.com

నిండా సంతోషం!

pootarekulu
(jokes box)
by sudhama

@ ₹ 50